# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 214 ఆదివారం 11 ఫిబ్రవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టే తొలి బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌గా ప్రవేశ పెట్టడం అయిష్టంగా ఉందన్నారు భట్టి. కేంద్ర ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టింది. మొదటి నుంచి మా ప్రభుత్వానికి నిధులు ఎలా సమకూర్చుకువాలనే విషయంపై స్పష్టమైన అవగాహన ఉంది. దానిలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలకు విడుదల చేసే నిధులు సాధ్యమైనంత ఎక్కువగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు ఉపయోగించుకోవాలనే స్పష్టత ఉంది. అలాంటి సమయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌లో వివిధ రంగావారిగా కేటాయింపులు జరిగినప్పుడే, మన రాష్ట్రానికి ఎంత మేరకు ఆ నిధుల్లో వాటా వస్తుందనేది అంచనా వేయగలుగుతామన్నారు.



# ఆరు గ్యారెంటీలకే పెద్దపీట

**తెలంగాణ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ రూ.2,75,891కోట్లు**

**ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా**

- ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తాం
- తెలంగాణ ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తెస్తాం
- ప్రజల సంక్షేమం కోసం ఎంతటి కష్టాన్ని అయినా ఎదుర్కొంటాం
- ప్రజాపాలన మరింత పటిష్టంగా ముందుకు సాగుతుంది
- నిస్సహాయులకు సాయం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం
- సమానత్వమే మా ప్రభుత్వ విధానం
- అందరం కోసం మనందరం అనే స్ఫూర్తితో ముందుకెళ్తాం
- ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించడం మా చిత్తశుద్ధికి నిదర్శనం
- రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

రెవెన్యూ వ్యయం 2,01,178 కోట్ల రూపాయలు.

మూలధన వ్యయం 29,669 కోట్లు

ద్రవ్యలోటు రూ.32,557 కోట్లు.

రెవెన్యూలోటు రూ.5944 కోట్లు.




-3లో

## అర్హులైన రైతులకు మాత్రమే రైతు బంధు

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

- వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే పెట్టుబడి సహాయం
- రైతు రుణమాఫీ బరాబర్ రద్దు చేస్తాం
- గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై అన్ని విధాలుగా విచారణ
- అమరవీరుల స్థూపం, అంబేడ్కర్ విగ్రహం, సచివాలయం నిర్మాణాలపై విచారణ
- పదేళ్లు అయినా కేసీఆర్‌కి బడ్జెట్ అంచనా వేయడం రాలేదు



## రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచింది

- అన్నదాతలను ఆగం చేసే విధంగా ఉన్న బడ్జెట్
- మాజీ ఆర్థిక మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు
- వ్యవసాయ రంగానికి కేటాయించిన 19 వేల కోట్ల నిధుల్లో రైతు భరోసా ఎలా అమలు చేస్తారు
- రైతు భరోసాకు 22 వేల కోట్ల రూపాయలు అవసరం
- రైతు రుణమాఫీకి మొండి చేయి చూపారు

వాస్తవ నేస్తం, హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచిందని, ప్రజాపాలన అబాసుపాలయ్యిందని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ వాగ్దాన భంగాలేనన్నారు. బడ్జెట్‌పై శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీశ్‌రావు మాట్లాడారు. 'బడ్జెట్ ప్రజలకు నమ్మకం ఇవ్వలేదు. అన్నదాతలను అగం -మిగతా3లో

**తెలంగాణ రాష్ట్ర సాధనలో**

## ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిది

- బీఆర్ఎస్ ఓటమికి ఆర్టీసీ కార్మికులు కృషి చేశారు
- సకల జనుల సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా రవాణాను స్తంభింపజేసి రాష్ట్ర సాధన పోరాటానికి సహకరించారు
- తెలంగాణ వస్తే దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయని కార్మికులు భావించారు
- కానీ 90రోజులు సమ్మె చేసినా ఆనాటి ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించలేదు
- మహాలక్ష్మి స్కీమ్‌ను మేనిఫెస్టోలో పెట్టాం
- ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఈ పథకం అమలు చేశాం.
- నూతన బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వాస్తవ నేస్తం, హైదరాబాద్

నెక్లెస్ రోడ్ లో నూతన బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. రేవంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిది. సకల జనుల సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా రవాణాను స్తంభింపజేసి రాష్ట్ర సాధన పోరాటానికి సహకరించారు. తెలంగాణ వస్తే దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయని కార్మికులు భావించారు. కానీ 90రోజులు సమ్మె చేసినా ఆనాటి ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ పాత్ర ఎవరు మర్చిపోరని సీఎం -మిగతా3లో

## మా పాలనలో ప్రజల్లో విశ్వాసం పెరిగింది



- 17వ లోక్‌సభ చివరిరోజు సమావేశాల్లో ప్రధాని మోదీ
- గత ఐదేళ్లలో అద్భుతమైన మార్పులు ఆవిష్కరణలు తీసుకువచ్చాం
- దేశాన్ని తామెప్పుడూ వెనకడుగు వేయనివ్వలేదు
- 17వ లోక్‌సభను దేశం తప్పకుండా ఆశీర్వదిస్తుంది
- 'ఎన్నో ఏళ్ల కల అయిన కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం
- మార్గదర్శకంగా సెంగోల్‌ను స్థాపించుకున్నాం.

## అంకెల గారడీ, మాటల గారడీ

- తెలంగాణ బడ్జెట్‌పై కిషన్ రెడ్డి స్పందన
- తొలిసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- గత ప్రభుత్వాన్ని తిట్టడానికే ఎక్కువ పేజీలు కేటాయించారని వ్యాఖ్యలు



వాస్తవ నేస్తం, హైదరాబాద్

తెలంగాణలో నూతనంగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు తమ తొలి బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. ఎన్నికల ప్రధాన హామీలైన ఆరు గ్యారెంటీలకు పెద్ద పీట వేస్తూ రూ.2,75,891 కోట్లతో తెలంగాణ ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రకటన చేశారు. దీనిపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ పాలన అంకెల గారడీ, మాటల గారడీ అని విమర్శించారు. గత ప్రభుత్వాన్ని తిట్టడానికే బడ్జెట్ లో ఎక్కువ పేజీలు కేటాయించారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో వాగ్దానాల కోసం కేటాయింపులు లేవని కిషన్ రెడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు రూ.28 వేల కోట్లు సరిపోవని స్పష్టం చేశారు. బీసీ సంక్షేమానికి -మిగతా3లో

## ఎన్నికలకు ముందే సీఏఏ అమలు చేస్తాం



- లోక్‌సభ ఎన్నికలలోపు పౌరసత్వ సవరణ చట్టం అమలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన
- "ముస్లిం సోదరులను తప్పుదారి పట్టిస్తున్నారు
- సీఏఏకు వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నారు
- సీఏఏ పాకిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్‌లలో హింసను ఎదుర్కొని భారతదేశానికి వచ్చిన వారికి పౌరసత్వం ఇవ్వడానికి మాత్రమే ఉద్దేశించబడింది.
- వచ్చే ఎన్నికల్లో బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయి

# కింగ్ మేకర్‌గా ఇమ్రాన్



**ఇస్లాంబాద్ :** భారత దాయాది దేశం పాకిస్థాన్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు సంచలన తీర్పు ఇచ్చారు. ఏ పార్టీకీ పూర్తి మెజారిటీ ఇవ్వకుండా.. సంకీర్ణం(దిశగా దేశాన్ని నడిపించారు. గత గురువారం జరిగిన ఎన్నికల్లో అధికార పగ్గాలు దక్కించుకునేందుకు ప్రధానంగా మూడు పార్టీల మధ్య ఫైట్ జరిగింది. అయితే.. వీటిలో ప్రముఖ క్రికెటర్, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ పార్టీ పోటీ నుంచి దూరమైంది. అయితే.. ఈ పార్టీ తరఫున 250 మంది అభ్యర్థులు స్వతంత్రంగా బరిలో నిలిచారు. ఇక, మరో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ పార్టీ(, దివంగత ప్రధాని బెనజీర్ భుట్టో కుమారుడు బిలావల్ భుట్టో నేతృత్వంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీలు ఎన్నికల్లో ప్రధానంగా తలపడ్డాయి. మొత్తం 266 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో.. 250 స్థానాల ఫలితాలను శనివారం ఉదయం వరకు వెల్లడించారు. ఆదివారం వరకు ఈ ఓట్ల లెక్కింపు కొనసాగనుందని అధికారులు తెలిపారు.

**రిజల్ట్ ఇదీ..**


ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ పార్టీ నుంచి స్వతంత్రులుగా బరిలో దిగిన వారిలో ఇప్పటి వరకు 99 మంది విజయం దక్కించుకున్నారు.

మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ పార్టీ తరఫున పోటీ చేసిన వారిలో 71 మంది గెలుపు గుర్రం ఎక్కారు. బిలావల్ భుట్టో నేతృత్వంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ తరఫున బరిలో నిలిచిన వారిలో 53 మంది విజయం సాధించారు. మరో 15 స్థానాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. ప్రస్తుతం పాకిస్థాన్ ప్రజలు ఇచ్చిన తీర్పును గమనిస్తే.. దేశంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు తప్పేలే కనిపించడం లేదు. దేశంలో మొత్తం 342 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. వీటిలో 265 స్థానాలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించారు. ఒక స్థానంలో ఎన్నికలకు ముందు అభ్యర్థి చనిపోవడంతో వాయిదా వేశారు. ఇక, మిగిలిన స్తానాల్లో 10 సీట్లను ముస్లిమేతర మైనారిటీ వర్గాలకు రిజర్వ్ చేస్తారు. మరో 60 సీట్లను అచ్చంగా మహిళలకే కేటాయిస్తారు. వీరిని పార్టీలు సంఖ్యాపరంగా 5శాతం ఓట్లతో నామినేట్ చేస్తాయి. ఇక, పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే.. మేజిక్ ఫిగర్.. 135 సీట్లు దక్కాల్సి ఉంది. కానీ, ఏ పార్టీకీ ఇప్పుడు పూర్తిస్థాయిలో మేజిక్ ఫిగర్ చేరువ కాలేదు. దీంతో సంకీర్ణం తప్పనిపరిస్థితి ఏర్పడింది. సంక్షుభిత దేశంగాఉన్న పాకిస్థాన్‌ను ఎంతో సరిదిద్దాల్సిన అవసరం ఉందనేది అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో సంకీర్ణం ఏర్పడడం సరికాదనేది ప్రపంచ స్థాయిలో వినిపిస్తున్న మాట. సంకీర్ణ సర్కారు వస్తే.. అనేక సమస్యలు , సవాళ్లు పెరుగుతాయని అంటున్నారు. ముఖ్యంగా ప్రపంచ ద్రవ్య నిధి సంస్థ నుంచి బెయిల్ ఔట్ పొందడం అత్యంత ఆవశ్యకంగా మారింది. ప్రస్తుతం కొనసాగుతున్న బెయిల్ ఔట్ మరో మూడు వారాల్లో ముగియనుంది. సంకీర్ణ ప్రభుత్వం ఉంటే.. ఎఓఈ బెయిల్ ఔట్‌కు అంగీకరించే సమస్యేలేదు. ఇది పెద్ద విపత్తుగా మారనుంది.

"సంకీర్ణ ప్రభుత్వం అస్థిరంగా, బలహీనంగా ఉంటుందనే అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది. సైన్యం పుంజుకునే అవకాశం ఉంటుందనే హెచ్చరికలు కూడా వస్తున్నాయి" అని వాషింగ్టన్, ఆఅ లోని మిడిల్ ఈస్ట్ ఇన్స్టిట్యూట్‌లో ఆఫ్ఘనిస్తాన్ , పాకిస్తాన్ అధ్యయనాల డైరెక్టర్ మార్విన్ వీన్‌బామ్ అన్నారు. అదేవిధంగా ఎన్నికల నిర్వహణపై అనేక ఆరోపణలు రావడాన్ని ఆయన ప్రస్తావించారు. ఎన్నికల నిర్వహణ విశ్వసనీయత తేలే వరకు ఫలితాలను గుర్తించకుండా ఉండవలసిందిగా విదేశాంగ శాఖను కోరుతున్నానన్నారు. "ఇప్పుడు అంతర్జాతీయ సమాజం పాకిస్తాన్ ప్రజలతో నిలబడాల్సిన సమయం" అని మరో ప్రతినిధి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సభ్యుడు రో ఖన్నా మాట్లాడుతూ "పాకిస్థానీ ప్రజల అభీష్టాన్ని తారుమారు చేసేందుకు సైన్యం జోక్యం చేసుకుంటూ రిగ్గింగ్‌కు పాల్పడుతున్నట్లు పెరుగుతున్న సాక్ష్యాలను చూసి తాను తీవ్ర ఆందోళన చెందుతున్నానని" అన్నారు.ప్రస్తుతం జైల్లో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కింగ్ మేకర్‌గా మారనున్నారని తెలుస్తోంది. ఆయన పార్టీ పీటీఐ నేరుగా తలపడకపోయినా.. ఆయన పార్టీ తరపున స్వతంత్రులుగా పోటీ చేసిన వారిలో 99 మంది విజయం దక్కించుకున్నారు. ప్రత్యక్షంగా ఎన్నికల్లో పాల్గొనకపోయినా.. జైల్లో ఉండే ఇమ్రాన్ ఖాన్ ఈ ఎన్నికల్లో తనదైన పాత్ర పోషించారనడంలో సందేహం లేదు. ఆయన పార్టీపై అణిచివేత ఉన్నప్పటికీ ఖుఎ "అఖండ విజయం" సాధించింది. ఈ నేపథ్యంలో మేజిక్ ఫిగర్ దక్కించుకునే క్రమంలో ఇతర పార్టీలకు .. పీటీఐ తరఫున గెలిచిన వారి అవసరం ఉంటుందనేది పరిశీలకుల అంచనా.

# పెంటకుప్పగా మారుతున్న ఎవరెస్ట్..

ప్రకృతి అందాలతో తళుకులీనే ఎవరెస్ట్ పర్వతం.. నానాటికీ పేరుకుపోతున్న మానవ వ్యర్థాలతో పెంటకుప్పగా మారుతోంది. పర్వతారోహకుల మానవ విసర్జితాలు శీతలవాతావరణం కారణంగా అలాగే ఉండిపోతుండటంతో టన్నులకు టన్నులు చెత్త పేరుకుపోతోంది. ఈ పరిస్థితి నేపాల్‌కు తలనొప్పిగా మారడంతో పర్యావరణ పరిరక్షణ కోసం అక్కడి ప్రభుత్వం నడుం బిగించింది. సమస్య పరిష్కారానికి కొత్త నిబంధనలు రూపొందించింది. వీటి ప్రకారం, పర్యాటకులు ఇకపై కాలకృత్యాల కోసం మలం సంచీలను వాడాలి. పర్వతం దిగొచ్చేటప్పుడు పర్యాటకులు వాటిని వెంట తెచ్చుకోవాలి. ఈ ఏడాది మేలో ప్రారంభమయ్యే పర్వతారోహణ సీజన్ నుంచే కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయి. పర్వతారోహకులు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వద్ద తప్పనిసరిగా మలం సంచులు కొనాలి. వీటిని నేపాల్ ప్రభుత్వం ప్రత్యేకంగా అమెరికా నుంచి కొనుగోలు చేస్తోంది. సంచుల్లోని రసాయన పదార్థాలు మానవ వ్యర్థాలను




గట్టిపరిచి, దుర్వాసన కూడా తగ్గిస్తాయి. వీటిని పోర్టబుల్ డబ్బా టాయిలెట్స్‌గా పిలుస్తున్నారు. తాజాగా నేపాల్ ప్రభుత్వం మొత్తం 8 వేల సంచులను తెప్పించింది. అలాస్కాలోని మౌంట్ డెనాలీ పర్వతాల వద్ద వీటిని వినియోగిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు.

**పర్వతంపై దారుణ పరిస్థితులు..**

ఎవరెస్ట్ బేస్ క్యాంప్ 1 నుంచి శిఖరంలోని క్యాంప్ 4 మధ్య సుమారు 3 టన్నుల మానవవ్యర్థాలు పోగుబడ్డాయని సాగరమాత కాలుష్య నియంత్రణ కమిటీ అంచనా వేస్తోంది. ఇందులో సగం వ్యర్థాలు క్యాంప్ 4 వద్దే ఉన్నాయట. ఈ నేపథ్యంలో సంచుల్లోనే కాలకృత్యాలు తీర్చుకోవాలని, ఆ సంచులను తిరిగి వెనక్కు తేవాలని నేపాల్ ప్రభుత్వం నిబంధనలు విధించింది. పర్యాటకులు ఈ నిబంధన పాటించారో లేదో కచ్చితంగా చెక్ చేస్తామని కూడా పేర్కొంది. పర్వత పర్యాటకంపై నేపాల్ ప్రభుత్వం మంచి ఆదాయాన్ని ఆర్జిస్తోంది. గతేడాది మే నాటికి ప్రభుత్వం రూ.48 కోట్లు ఆర్జించగా, అందులో రూ.41 కోట్లు ఒక్క ఎవరెస్ట్ పర్వత పర్యాటకం ద్వారానే చేకూరాయి. ప్రపంచంలోని అత్యంత ఎత్తైన 14 పర్వతాల్లో 8 హిమవత్ పర్వత శ్రేణుల్లోనే ఉన్నాయి.

## ఖర్గేపై రాజ్యసభ ఛైర్మన్ ఆగ్రహం.. ఎందుకంటే..?



**న్యూఢిల్లీ:** భారతరత్న మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ మనవడు, రాష్ట్రీయ లోక్‌దళ్ చీఫ్ జయంత్ చౌదరి రాజ్యసభలో మాట్లాడుతుండగా ఏఐసీసీ చీఫ్ ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చరణ్‌సింగ్‌కు తాజాగా కేంద్ర ప్రభుత్వం 'భారత రత్న' ప్రకటించింది. తన తాతకు అత్యున్నత పురస్కారం ఇవ్వడంపై మనవడు జయంత్ చౌదరి కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. జయంత్ మాట్లాడుతుండగా మధ్యలో ఖర్గే అడ్డుకున్నారు. 'భారతరత్న పొందిన నాయకులపై సభలో ప్రస్తుతం చర్చ జరగడం లేదు. ఇప్పుడు జయంత్ ఏ నియమం ప్రకారం అనుమతి పొందారో నేను తెలుసుకోవాలనుకుంటున్నాను. ఆ అనుమతిని మాకూ ఇవ్వండి. మేమూ వినియోగించుకుంటాం. రూల్స్ అనేవి అందరికీ ఒకేలా ఉండాలి'అని ఖర్గే అభ్యంతరం వ్యక్తంచేశారు. ఖర్గే వ్యాఖ్యలపై జగదీప్ ఆగ్రహానికి గురయ్యారు. చరణ్‌సింగ్‌ను అవమానించి ప్రతి రైతును బాధపెట్టారన్నారు. ఈ చర్యతో అందరూ సిగ్గుతో తల దించుకోవాలన్నారు. అనంతరం ఖర్గే మాట్లాడుతూ భారతరత్న పొందిన పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్, స్వామినాథన్ ముగ్గురికి సెల్యూట్ చేస్తున్నామన్నారు.

# ఎన్నికలకు ముందే సీఏఏ అమలు చేస్తాం

**న్యూఢిల్లీ :** పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)ను ఈ ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందే అమలు చేస్తామని కేంద్రం హోం మంత్రి అమిత్ షా తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని డిసెంబర్ 2019లో పార్లమెంట్ ఆమోదించిందని.. అం౦ ఎవరి పౌరసత్వాన్ని హరించదన్నారు. అం౦.. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సహా ఇతర దేశాల నుంచి వచ్చిన శరణార్థులకు పౌరసత్వం అందించే చట్టం అని పేర్కొన్నారు అమిత్ షా. ఇ ఔనీలి గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. సీఎఎ సహా అనేక పొలిటికల్ అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.



**400లకు పైగా సీట్లు ఖాయం..**

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు.ఈసారి 400కు పైగా సీట్లు సాధించి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సస్పెన్స్ ఏమీ లేదని.. ఈసారి కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలన్నీ విపక్ష స్థానంలోనే ఉంటాయన్నారు.

జమ్మూ కాశ్మీర్‌లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని తమ ప్రభుత్వం రద్దు చేసిందని.. ఈ కారణంగానే దేశ ప్రజలు బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు ఇచ్చి ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు అమిత్ షా. జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్‌డి), శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి), మరికొన్ని ప్రాంతీయ పార్టీలు జాతీయ ఎన్‌డిఏ కూటమిలో చేరడంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు షా స్పందిస్తూ.. బీజేపీ కుటుంబ నియంత్రణను నమ్ముతోందని అన్నారు. కానీ రాజకీయాల్లో కాదన్నారు. పొత్తులపై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు.

దేశ విభజనకు ఆ పార్టీయే కారణం..

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రపై స్పందించిన అమిత్ షా.. 1947లో దేశ విభజనకు కాంగ్రెస్ పార్టీనే కారణమని, ఇలాంటి పాదయాత్రను కొనసాగించే హక్కు నెహ్రూ-గాంధీ వారసులకు లేదన్నారు. పార్లమెంట్‌లో శ్వేతపత్రం విడుదల చేయడంపై ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన అమిత్ షా.. 2014లో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ కూటమి దేశం ముందు ఎలాంటి గందరగోళ పరిస్థితిని మిగిల్చిందో తెలుసుకునే హక్కు దేశానికి ఉందన్నారు. 2014లో ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉందన్నారు. ఎక్కడ చూసినా అవినీతి, మోసాలే ఉన్నాయన్నారు.


**ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించాం..**

ఇప్పుడు భారతదేశం ఆర్థికంగా పురోగమిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. 10 సంవత్సరాల తర్వాత తమ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించిందన్నారు. భారీ స్థాయిలో విదేశీ పెట్టుబడులు తీసుకువచ్చిందన్నారు. ఎక్కడా అవినీతి జరుగలేదన్నారు. అందుకే ఇప్పుడు శ్వేతపత్రం విడుదల చేశామని చెప్పారు కేంద్రమంత్రి. ఇదే సమయంలో రామమందిరం గురించి కూడా అమిత్ షా ప్రస్తావించారు. రామ జన్మ భూమిలో గుడి కట్టాలన్నది 500 ఏళ్లుగా ప్రజల డిమాండ్ ఉందని, కానీ బుజ్జగింపు రాజకీయాలు, శాంతిభద్రతలను నెలకొల్పే ఉద్దేశంతో రామమందిర నిర్మాణానికి అవకాశం ఇవ్వలేదన్నారు. కానీ, ఇప్పుడు తమ ప్రభుత్వం రామ మందిరాన్ని పూర్తి చేసిందని చెప్పారు అమిత్ షా.

**330 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాం: అమిత్ షా**

ఢిల్లీ: రామమందిర ప్రారంభోత్సవం చరిత్రలో నిలిచిపోతోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలు ఫలించిన రోజని తెలిపారు. ప్రజలు ఎలా జీవించాలో చేసి చూపించిన ఆదర్శ పురుషుడు రాముడని పేర్కొన్నారు. రాముడు ఒక మతానికే చెందిన దేవుడు కాదు అని తెలిపారు. రాముడు లేని భారతదేశాన్ని ఊహించలేమని.. మోదీ ఆధ్వర్యంలో 330 ఏళ్ల సుధీర్ఘ నిరీక్షణకు తెరదించామని తెలిపారు. బీజేపీ, మోదీ ఏం హామీ ఇచ్చారో అది నెరవేర్చామని చెప్పారు. భారత సంస్కృతి రాముడితో ముడిపడి ఉందని అన్నారు. రామ మందిర నిర్మాణంలో అందరం ఐక్యమత్యంగా వ్యవహరించామని తెలిపారు.

## అమెరికాలో మరో భారతీయుడి హత్య



**వాషింగ్టన్:** అమెరికాలో భారతీయ విద్యార్థులు,భారత సంతతికి చెందిన వారిపై ఇటీవల తరచుగా దాడులు జరుగుతున్నాయి. ఈ దాడుల్లో వారు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇదే కోవలో తాజాగా మరో ఘటన చోటుచేసుకుంది. వాషి???గ్టన్ డౌన్‌టౌన్‌లోని హోటల్ బయట రోడ్డుపై జరిగిన వాగ్వాదంలో గుర్తు తెలియని దుండగుడి చేతిలో భారత సంతతికి చెందిన ఓ వ్యాపారవేత్త హత్యకు గురయ్యారు. ఈ నెల 2న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భారత సంతతికి చెందిన వివేక్ తనేజా(41) అనే వ్యక్తి అమెరికా ప్రభుత్వానికి సాంకేతిక సహకారం అందిస్తున్న 'డైనమో టెక్నాలజీస్' కో ఫౌండర్. వర్జీనియాలో వివేక్ నివాసముంటున్నారు. ఫిబ్రవరి 2న వాషింగ్టన్ డౌన్‌టౌన్‌లోని ఓ రెస్టారెంట్‌కు వెళ్లిన ఆయన అర్థరాత్రి 2 గంటల సమయంలో బయటకు వచ్చారు. రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తితో వాగ్వాదం జరిగింది. ఇది కాస్తా కొట్టుకునేదాకా రావడంతో దుండగుడు వివేక్ తలపై దాడి చేశాడు. వివేక్‌ను విచక్షణా రహితంగా నేలకేసి కొట్టాడు. తలకు తీవ్రంగా గాయమవ్వడంతో ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వివేక్ ప్రాణాలు కోల్పోయారు.

## మా పాలనలో ప్రజల్లో విశ్వాసం పెరిగింది



**న్యూఢిల్లీ:** తమ పాలనలో దేశ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ప్రధాని మోదీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు 17వ లోక్‌సభ చివరిరోజు సమావేశాల్లో ప్రధాని మాట్లాడారు. గత ఐదేళ్లలో అద్భుతమైన మార్పులు ఆవిష్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. దేశాన్ని తామెప్పుడూ వెనకడుగు వేయనివ్వలేదన్నారు. 17వ లోక్‌సభను దేశం తప్పకుండా ఆశీర్వదిస్తుందన్నారు. 'ఎన్నో ఏళ్ల కల అయిన కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. మార్గదర్శకంగా సెంగోల్‌ను స్థాపించుకున్నాం. కరోనా లాంటి విపత్కర పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. జీ20 సమావేశాన్ని నిర్వహించడం వల్ల భారత్ ప్రతిష్ట పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మార్పు కనిపిస్తోంది. పేపర్‌లెస్ పార్లమెంట్, డిజిటలైజేషన్ సభ్యులకు ఎంతగానో? ఉపయోగపడుతుంది. పార్లమెంట్‌కు హాజరయ్యే సభ్యుల సంఖ్య పెరిగింది. ఈ ఐదేళ్లలో పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాం. రీ ఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం. మార్పు దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. గత పదేళ్లలో దేశంలో ఉత్పాదకత పెరిగింది. ఈ టర్మ్‌లో పార్లమెంట్ సమావేశాల్లో చేసిన అనేక సంస్కరణలు గేమ్ చేంజర్లుగా మారాయి. ఉగ్రవాద నిర్మూళనకు తీసుకున్న చర్యల వల్ల కాశ్మీర్‌లో శాంతి పెరిగింది. ఆర్టికల్ 370 తొలగింపుతో రాజ్యాంగ నిర్మాతల ఆత్మకు శాంతి చేకూరింది. మహిళల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు నారీశక్తి వందన్ చట్టం తెచ్చాం. ట్రిపుల్ తలాక్‌ను నిషేధించి ముస్లిం మహిళల హక్కులను కాపాడాం. మేం చేసిన పనులు చూసి ముస్లిం ఆడబిడ్డలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. మరో పాతికేళ్లలో అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుంది. వికసిత్ భారత్ ఫలాలు మన భావితరాలకు అందుతాయి. రాబోయే 25 ఏళ్లు భారత్‌కు ఎంతో కీలకం. ప్రశ్న ప్రతాల లీకేజీ యువత పాలిట శాపంగా మారింది. యువతకు అన్యాయం జరగకుండా గొప్ప నిర్ణయం తీసుకున్నాం. పేపర్ లీకేజీకి పాల్పడిన వారికి కఠిన శిక్షలు పడేలా చట్టం తెచ్చాం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కఠిన చట్టాలను 17వ లోక్ సభ ఆమోదించింది. డిజిటల్ డేటా ప్రొటెక్షన్ చట్టం భావితరాలకు ఎంతో ఉపయోగపడుతుంది. అంతరిక్ష రంగంలో మనదేశ సత్తా చాటాం. ఆర్థిక సంస్కరణల ప్రక్రియలో ఎంపీలంతా పాలుపంచుకున్నారు' అని ప్రధాని మోదీ తెలిపారు.

## 1.4 లక్షల మొబైల్ నంబర్లు బ్లాక్ చేసిన కేంద్రం



డిజిటల్ మోసాలను నియంత్రించేందుకు, ఆర్థిక మోసాలకు పాల్పడిన సుమారు 1.4 లక్షల మొబైల్ నంబర్‌లను కేంద్ర ప్రభుత్వం బ్లాక్ చేసింది. ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్రటరీ 'వివేక్ జోషి' శుక్రవారం 'సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ప్లాట్‌ఫారమ్‌లో బ్యాంకులు, ఆర్థిక సంస్థల ఆన్‌బోర్డింగ్‌తో సైబర్ దాడులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్లాట్‌ఫారమ్‌ను నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌తో అనుసంధానం చేయడం కోసం పోలీసులు, బ్యాంకులు, ఆర్థిక సంస్థల మధ్య సమర్థవంతమైన సహకారాన్ని అందించడం, సరైన సమయంలో పర్యవేక్షించడం, మోసపూరిత కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం వంటి విషయాలను కూడా చర్చించినట్లు సమాచారం. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సాధారణ 10 అంకెల సంఖ్యల వినియోగాన్ని దశలవారీగా నిలిపివేయాలని సూచించిన విధంగా వాణిజ్య లేదా ప్రచార కార్యకలాపాల కోసం ప్రత్యేకించిన నెంబర్ సిరీస్‌లను ఉపయోగించాలని చర్చించుకున్నారు. అంతే కాకుండా నకిలీ డాక్యుమెంట్లతో తీసుకున్న మొబైల్ కనెక్షన్‌లను గుర్తించేందుకు టెలికామ్ శాఖ ఏఐ టెక్నాలజీ తీసుకురానుంది. ఆర్థిక మోసాలకు పాల్పడిన సుమారు 1.40 లక్షల మొబైల్ నంబర్‌లను కేంద్ర ప్రభుత్వం బ్లాక్ చేసింది. బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపిన సంస్థల మీద కూడా చర్యలు తీసుకున్నారు. ఇప్పటి వరకు 3.08 లక్షల సిమ్ కార్డులను బ్లాక్ చేసిన కేంద్రం, ఈ నేరాలకు పాల్పడుతున్న 500 మందిని అరెస్ట్ చేసినట్లు సమాచారం. సైబర్ మోసాలకు గురైన ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం, మోసపోయిన డబ్బును మోస పూరిత ఖాతాల నుంచి తిరిగి ఇవ్వడానికి కార్యాచరణ ప్రణాళికలు చేపడుతున్నారు. ఇవన్నీ అనుకున్నట్లు జరిగితే.. రాబోయే రోజుల్లో సైబర్ దాడుల నుంచి ప్రజలను విముక్తి లభిస్తుంది.

## ఇండియా కూటమికి కేజ్రీవాల్ షాక్

**వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్‌లో అన్ని స్థానాల్లో పోటీ చేసాం**

**త్వరలో అభ్యర్థులను కూడా ప్రకటిస్తామని వెల్లడి**

**ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్**



**చండీగఢ్:** ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ తగిలింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్‌లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని ఆప్ ప్రకటించింది. పంజాబ్‌లో ఉన్న13 లోక్‌సభ, చండీగఢ్‌లోని ఒక లోక్‌సభ స్థానానికి పోటీ చేయనున్నామని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ శనివారం ప్రకటించారు. త్వరలో అభ్యర్థులను కూడా ప్రకటిస్తామని వెల్లడించారు. దేశంలో బీజేపీకి వ్యతిరేకంగా ప్రధాన ప్రతిపక్షాలన్నీ కలిసి ఐక్యకూటమి ఇండియాగా ఏర్పడ్డాయి. అయితే.. సీట్ల షేరింగ్ అంశంలో పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. పంజాబ్‌లో కాంగ్రెస్‌తో సీట్ల పంపకాలకు ఆప్ వర్గాలు సిద్ధంగా లేవు. సీఎం భగవంత్ మాన్ కూడా ఇప్పటికే ఈ అంశాన్ని పలుమార్లు లేవనెత్తారు. ఈ క్రమంలో పంజాబ్‌లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని అప్ నేత అరవింద్ కేజ్రీవాల్ కూడా స్పష్టం చేశారు. ఇండియా కూటమికి కీలక నేతలు బిహార్ సీఎం నితీష్ కుమార్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇప్పటికే షాక్ ఇచ్చారు. కూటమితో కలిసి ఎన్నికల్లో పోటీ చేసే ప్రసక్తే లేదని మమతా బెనర్జీ ఇటీవలే స్పష్టం చేశారు. బెంగాల్‌లో సీట్ల పంపకాల్లో కాంగ్రెస్‌తో విభేదాలు వచ్చిన క్రమంలో మమతా బెనర్జీ ఈ నిర్ణయం తీసుకున్నారు. అటు.. బిహార్‌లో నితీష్ కుమార్ ఏకంగా బీజేపీతో చేతులు కలిపి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పరిచారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిది

-మొదటి పేజి తరువాయి

రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఆర్టీసీ కార్మికులు ముందుండి నడిపించారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ మార్గ్‌లో 100 కొత్త బస్సులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలతో కలిసి రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. 'కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పుడు కొత్త బస్సులు ప్రారంభించుకుంటున్నాం. రాష్ట్రం ఏర్పడితే సమస్యలు పరిష్కరిస్తారని ఆర్టీసీ కార్మికులు అనుకున్నారు కానీ పరిష్కారం కాలేదు. గత ప్రభుత్వం మిమ్మల్ని విస్మరించింది. ఎంతో మంది ఆర్టీసి కార్మికులు ప్రాణ త్యాగం చేశారు. అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. గత ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి మీ కృషి ఏంతో ఉంది.

మహాలక్ష్మి స్కీమ్‌ను మేనిఫెస్టోలో పెట్టాం. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఈ పథకం అమలు చేశాం. 15 కోట్ల 27 లక్షల మంది మహిళలు ఆర్టీసి లో ఉచితంగా ప్రయాణం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన అంకెలతో ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టింది. గత ప్రభుత్వాల బడ్జెట్ వాస్తవ రూప దాల్చదు అని అధికారులు అన్నారు'అని రేవంత్‌రెడ్డి తెలిపారు.



### తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిది

36 మంది కార్మికులు మరణించినా వారి కుటుంబాల గురించి ఆనాటి ప్రభుత్వం ఆలోచించలేదు. ఆత్మహత్య చేసుకున్నా మీ కార్మిక సంఘాలు రద్దు చేశారు తప్ప మీ సమస్యలు పరిష్కరించలేదు. ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడటంలో ఆర్టీసీ కార్మికులు ముఖ్య పాత్ర పోషించారు. ఆరు గ్యారంటీలలో మొట్టమొదటి హామీని అమలు చేసిన ఘనత ఆర్టీసీ కార్మికులది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటి బడ్జెట్ ఇవాళ ప్రవేశ పెట్టాం. రూ.2,75,891 కోట్ల వాస్తవిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టాం. వాస్తవాల ప్రాతిపదికన బడ్జెట్ ను రూపొందించాం. గత ప్రభుత్వంలా కాగితాల్లో చూపించి అబద్దాలు చెప్పదలచుకోలేదు. రాష్ట్ర ప్రజలు వాస్తవిక బడ్జెట్ ను అర్థం చేసుకోవాలి. ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా ఆర్టీసీకి రూ.281 కోట్ల నిధులను విడుదల చేస్తున్నాం.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకం ఆర్టీసీ బలోపేతానికి ఉపయోగపడింది. మీ ఆశీర్వాదం వల్లే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు మీ ఆశీర్వాదం ఉండాలి. దేశంలోనే తెలంగాణ మోడల్ పాలనపై చర్చ జరిగేలా పరిపాలన అందిస్తామని అన్నారు.

### ఆర్టీసీని బలోపేతం చేస్తాం

నక్లెస్ రోడ్, అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన ఆర్టీసీ బస్సులను సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లడుతూ ఆర్టీసీ బలోపేతానికి ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కంకణ బద్దలై పనిచేస్తున్నది. ఆర్టీసీ మనది. తెలంగాణ ప్రజలందరిది. ఆర్టీసీకి గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా నాన్చుడు ధోరణి అవలంబించడం వల్ల ఆర్టీసీ నష్టాల్లోకి వెళ్ళింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలోకి వెళ్తుంది. మహాలక్ష్మి పథకాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆర్టీసీకి కొత్త బస్సులు సమకూర్చాలని వచ్చిన ఆలోచన ఫలితంగా నేడు ఆర్టీసీ బలోపేతం అవుతున్నది. ఆర్టీసీ సంస్థలో డ్రైవర్లు, కార్మికులు పేద, మధ్యతరగతి వర్గాల వారు. వీరికి సక్రమంగా జీతాలు రావాలంటే ఆర్టీసీ బాగుపడాలి. వీరందరి బాగు కోసం ఆర్టీసీ సంస్థను బాగు చేస్తాం. మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం వల్ల రాష్ట్రంలో 15 కోట్ల 50 లక్షల మంది మహిళలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణం చేశారని అన్నారు. మహిళలు ప్రయాణం చేసిన జీరో టికెట్ డబ్బులను రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఆర్టీసీకి చెల్లిస్తున్నాం. గత ప్రభుత్వాల మాదిరిగా ఆర్టీసీపై కాంగ్రెస్ ప్రభుత్వం భారం మోపడం లేదు. ఆర్టీసీ బస్సుల్లో 70 శాతం పైగా మహిళలు మిగతా పురుషులు ప్రయాణం చేయడం వల్ల నిండుగా కనిపించడమే కాకుండా ఈ సంస్థకు ఆదాయం సమకూరుతుంది. 100 బస్సులు నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఆర్టీసీలో జరిగిన సమ్మె చారిత్రాత్మకం. గత దశాబ్ద కాలం పాటు ఆర్టీసీ కార్మికులు వారి హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారు. బిఆర్ఎస్ పాలనల్లో ఆర్టీసీ ఉంటుందా? ఎత్తేస్తారా? జీతాలు వస్తాయా? అనేక ఆందోళనలతో కార్మికులు చేపట్టిన సమ్మెను ఉక్కు పాదంతో గత ప్రభుత్వం అణిచివేసింది. ఆర్టీసీ సంస్థలో స్వేచ్ఛను, మాట్లాడే హక్కును హరించడమే కాకుండా కార్మికుల హక్కులను గత ప్రభుత్వం కాలరాసిందని అన్నారు.

# ఆరు గ్యారెంటీలకే పెద్దపీట

**హైదరాబాద్ :** 2022-23 ఆర్థిక సంవత్సరం లెక్కల ప్రకారం 2,04,523 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. రెవెన్యూ మిగులు 5,944 కోట్ల రూపాయలు. ద్రవ్యలోటు 32,557 కోట్ల రూపాయలు సవరించిన అంచనాల ప్రకారం 2023-24 సంవత్సరానికి చేసిన మొత్తం అంచనా వ్యయం 2,24,625 కోట్ల రూపాయలు, ఇందులో రెవెన్యూ వ్యయం 24,178 కోట్లు, సవరించిన అంచనాల ప్రకారం రెవెన్యూ ఖాతా మిగులు 9,031 కోట్ల రూపాయలు, ద్రవ్యలోటు 33,786 కోట్ల రూపాయలు

### ఆరు గ్యారంటీల అమలుకు కేటాయించిన నిధులు రూ. 53196 కోట్లు

ఆరు గ్యారంటీలు- రూ. 53196 కోట్లు
ఐటీ శాఖ - రూ. 774 కోట్లు
పరిశ్రమల శాఖ- రూ. 2543 కోట్లు
మున్సిపల్ శాఖ - రూ. 11692 కోట్లు
పంచాయతీ రాజ్ - రూ. 40080 కోట్లు
వ్యవసాయ శాఖ - రూ. 19746 కోట్లు
ఎస్టీ ఎస్సీ గురుకుల పాఠశాలల కోసం - రూ.1250కోట్లు
ఎస్సీ సంక్షేమం - రూ. 21874
ఎస్టీ సంక్షేమం - రూ. 13013 కోట్లు
బీసీ సంక్షేమం -రూ. 8000 కోట్లు
వైద్య రంగం - రూ. 11500 కోట్లు

గద్దర్‌ను గౌరవించడం అంటే ప్రజాగాయకులకు దక్కిన గౌరవం

ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విధంగా ఇక నుంచి నంది అవార్డును గద్దర్ అవార్ పేరుతో చిత్ర, టీవీ కళాకారులకు అందచేయనున్నామన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ కు ఇదే తాము ఇచ్చే నివేళి అన్నారు. గద్దర్ను గౌరవించడం అంటే తెలంగాణ సంస్కృతిని, ప్రగతిల భావజాలంతో సమాజాన్ని చైతన్య పరిచే ప్రజా కవులు, ప్రజా గాయకులను గౌరవించడమే అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడం మా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అన్నారు భట్టి. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు నిరాటకంగా అందించ్ అవకాశం ఉంటుంది. గత ఐదేళ్లు సంవత్సరాలుగా రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు వినియోగం ఎక్కువైందజి. ఎంతో మంది యువతీ యువకులు మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారు. ఇది ఏ మాత్రం ఉపేక్షించే అంసం కాదన్నారు.



అందుకే రాష్ట్రంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. రాష్ట్రంలో గత నెలరోజులుగా మన పోలీసులు, ఆబ్కారీ అధికారులు దాడుల్లో పెద్ద మొత్తంలో పట్టుకున్న గంజాయి ఇతర మాదక ద్రవ్యాలే మా కార్యచరణకు నిదర్శనం అన్నారు. మాదక ద్రవ్యాల నిరోధక బృందాలకు అవసరమైన నిధులను సిబ్బందిని కేటాయించాం. తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల వినియోగం అనే మాట ఉత్పన్న కాకూడదన్నారు. ప్రజల్లో అవగాహన పెంచి మాదక ద్రవ్యాల మహమ్మారి బారిన పడకుండా తెలంగాణ యువతను కాపాడుతున్నామన్నారు. ఈ నెల 4 వ తేదీన జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంల హుక్కా బార్లను కూడా నిషేదించామన్నారు. ఎంతో కాలంగాణ పెండింగ్‌లో ఉన్న నూతన హైకోర్టు భవన సముదాయానికివంద ఎకరాల స్థలాన్ని కేటాయమైంది. న్యాయవ్యవస్థ పటిష్ఠతకు మేం తీసుకుంటున్న చర్యతో దేశ మొత్తం తెలంగాణ వైపు చూసతుడటంతో సందేహం లేదు. లకమైన శాఖలతోపాటు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పింఛన్లు, అప్పుల వడ్డీలకే దాదాపు రెండున్నర కోట్ల లక్షలు ఖర్చు పెట్టాలి. అందుకే ఆ లెక్కలన్ను అంచనా వేసుకొన భారీ స్థాయిలో బడ్జెట్ రూపొందించారు. ఆ దశగానే వివిధ శాఖల నుంచి ప్రతిపాదనలు కూడా వచ్చాయి?. గతేడాది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2 లక్షల 90 వేల కోట్ల రూపాయలతో 2023-24 బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చింది. అప్పటి ఖర్చులు, సంక్షేమంతో పోల్చుకుంటే ఇప్పుడు లెక్కలు పూర్తిగా మారాయి. ఆ లెక్కల ప్రకారమే బడ్జెట్ ఉంటుందని అంటున్నారు. ఈ బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలపై ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ప్రదాన హామీలు అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రతి మీటింగ్‌లో కాంగ్రెస్ లీడర్లు చెప్పారు. అందుకే వాటి అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. ఇప్పటికే రెండు హామీలను అమలు పరుస్తున్నారు. ఇప్పుడు మరో రెండు అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. వీటితోపాటు మిగతా హామీల అమలు దిశగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయనున్నారు.

ఉద్యోగాల కల్పనపై..

ఆరు గ్యారంటీల కోసం దాదాపు 70వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నాయి ప్రభుత్వ వర్గాలు. అందుకే ప్రస్తుతం నాలుగు గ్యారంటీలపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని చూస్తున్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నందున ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి పెంపు, ఐదు వందలకే గ్యాస్‌సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను పక్కాగా అమలు చేయాలి ఆలోచనతో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.

గత ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలకు కేటాయింపులు ఉండకపోవచ్చని తెలుస్తోంది. రైతు బంధు మినహా మిగిలిన వాటికి మంగళం పాడనున్నట్లు వార్తలు వస్తున్నాయి. వీటితోపాటు రైతు రుణమాఫీ, పింఛన్లు, ఉద్యోగాల కల్పనపై కూడా ఫోకస్ పెట్టబోతున్నారు.

### నిధులు ఎలా

తెలంగాణను అప్పుల కుప్పగా బీఆర్ఎస్ మార్చేసిందని ఆరోపణలు చేసిన కాంగ్రెస్ ఇప్పుడు పథకాల అమలు, రాష్ట్ర పాలన కోసం ఎలాంటి వ్యూహాన్ని అమలు చేయనుందో అన్న ఆసక్తి నెలకొంది. ఈ వారంలోనే ఐదున్న వేల కోట్లు తొలిసారిగా తెలంగాణ ప్రభుత్వం అప్పు చేసింది. మరి ఇన్ని పథకాల అమలు కోసం ఆదాయం ఎలా సమకూర్చనందో అన్న అనుమానం చాలా మందిలో ఉంది. దీని కోసం బడ్జెట్ ఎలాంటి ప్రతిపాదనలు పెట్టబోతోందో అన్న చర్చ అయితే నడుస్తోంది.

గతేడాది బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం 2,11,685 కోట్లు, మూలధన వ్యయం 37,525 కోట్లు, కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటా 21,471 కోట్లు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ 41,259 కోట్లుగా పేర్కొన్నారు. ఇందులో కేంద్రం నుంచి గ్రాంట్‌ల వాటా తగ్గించి చూపించే అవకాశం ఉందని సమాచారం. మొత్తానికి ఇది ఓటాన్ అకౌంట్ అయినప్పటికీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టే బడ్జెట్‌పై చాలా ఆసక్తి మాత్రం ఉంది.

## అర్హులైన రైతులకు మాత్రమే రైతు బంధు

**హైదరాబాద్ :** తెలంగాణలో రైతు బంధును అర్హులైన రైతులకు అందేలా చూస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అనర్హులకు రైతు భరోసాఇవ్వబోమని.. వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే పెట్టుబడి సహాయం అందిస్తామని స్పష్టం చేశారు సీఎం. బడ్జెట్ సమావేశాల అనంతరం మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. గత ప్రభుత్వ విధానాలను తూర్పారబట్టారు. అబద్దాల ప్రాతిపదికన బడ్జెట్ పెట్టదలుచుకోలేదన్నారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను రూపొందించామన్నారు సీఎం. అబద్ధాలు చెపితే దాన్ని కప్పిపుచ్చుకోవడానికి సంవత్సరం అంతా అబద్ధాలు చెప్పాల్సి ఉంటుందన్నారు. పదేళ్లు అయినా కేసీఆర్‌కి బడ్జెట్ అంచనా వేయడం రాలేదని విమర్శించారు. వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్ ప్రిపేర్ చేసినందుకు భట్టి విక్రమార్కకు అభినందనలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. రైతు రుణమాఫీ చేస్తామని పునరుద్ఘాటించారు సీఎం. మిత్తి కట్టలేకనే రైతులు అవమానంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. కమీషన్ల కోసం టెండర్లు పిలిస్తే గత ప్రభుత్వం లాగే అవుతుందని, రుణమాఫీ బరాబర్ రద్దు చేస్తామన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను తప్పకుండా రాబడతామన్నారు .

### తెలంగాణ భాష ఇలాగే ఉంటుంది..

అసెంబ్లీ ప్రొసీజర్ అంతా స్పీకర్ చూస్తారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్సీలకు క్షమాపణ చెప్పే అంశం సభా అధికారులు చూసుకుంటారని, తెలంగాణ భాష ఇలాగే ఉంటుందని అన్నారు. 2014లో టీడీపీ బీఏసీ మెంబర్లుగా తనను, ఎర్రబెల్లి దయాకర్ రావును పార్టీ నిర్ణయించిందని, కానీ హరీష్ రావు తనను బీఏసీకి రానివ్వలేదని పేర్కొన్నారు

### అవినీతిపై విచారణ..

గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై అన్ని విధాలుగా విచారణ చేపడతామన్నారు. అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం నిర్మాణాలపై విచారణ జరిపిస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ విచారణ జరిపామని.. జ్యుడిషియల్ విచారణలో అసలు విషయాలు తెలుస్తాయని చెప్పారు సీఎం. మేడిగడ్డకు వెళ్దామని ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించానని చెప్పిన సీఎం.. 13వ తేదీన బీఆర్ఎస్ వాళ్లకు మీటింగ్ ఉంటే వేరే తేదీ చెప్పినా తాము ఆలోచిస్తామన్నారు. ఒకరోజు ముందు లేదా వెనుక వెళదాం అన్నా తాము సిద్ధం అని ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి.

### వారిని అవమానిస్తున్నారు..

తనను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఆ పార్టీ అగ్రనేతలు అవమానిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. ఇతర పార్టీ ఎమ్మెల్యేలు తమ పార్టీలోకి వచ్చే అంశం తన దృష్టిలో లేదని, ఎవరైనా వచ్చేందుకు రెడీగా ఉంటే.. వారి విషయంలో తమ పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచింది...




-మొదటి పేజి తరువాయి

చేసే విధంగా ఉంది. అంకెలు మార్చి ఆంక్షలు పెట్టే విధంగా బడ్జెట్ ఉంది. వ్యవసాయ రంగానికి కేటాయించిన 19 వేల కోట్ల నిధుల్లో రైతు భరోసా ఎలా అమలు చేస్తారు ? రైతు భరోసాకు 22 వేల కోట్ల రూపాయలు అవసరం. రైతు రుణమాఫీ కి మొండి చేయి చూపారు. రైతు బీమకు కేటాయింపులు ఎక్కడ ? పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన మాటలు బోగస్ గా మారాయి.

ప్రజాపాలన అభాసుపాలు అయ్యిందని చెప్పారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రజా దర్బార్‌ను ప్రతిరోజూ నిర్వహిస్తామని చెప్పారని.. కానీ అలా జరగడం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ వాగ్ధానాలుగానే మిగిలిపోయాయని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రకటించిన హామీలపై ప్రజలకు నమ్మకం కలిగించలేదన్నారు. అన్నదాతలను ఆగం చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. అంకెలను మార్చి ఆంక్షలు పెట్టే విధంగా బడ్జెట్ ఉందని హరీశ్ రావు మండిపడ్డారు. వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ. 19 వేల కోట్ల నిధుల్లో రైతు భరోసా ఎలా అమలు చేస్తారు ? అని ప్రశ్నించారు. రైతు భరోసాకు రూ.22 వేల కోట్ల రూపాయలు అవసరమని తెలిపారు. రైతు రుణమాఫీకు బడ్జెట్‌లో మొండి చేయి చూపారని హరీశ్ రావు మండిపడ్డారు. రైతులను దగా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. అసెంబ్లీలో ప్రభుత్వం అబద్ధాలు చెబుతోంది. 24 గంటల కరెంట్ సరఫరా ఎక్కడ ఇస్తున్నారో చూద్దాం పదండి. లాగ్ బుక్‌లు పరిశీలిద్దాం రండి. ఆరు గ్యారంటీలపై చట్టం చేస్తామని చెప్పారు. రెండు సమావేశాలు అయిపోతున్నాయి ఎక్కడ చట్టం ? వంద రోజుల్లో హామీలు అమలు చేయలేమని కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు ఎత్తేస్తోంది. ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతోంది. జనవరి నెల అసరా పింఛన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టింది. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదు. ఉద్యోగులకు పెండింగ్ డీఏలు ఇవ్వాల్సి ఉన్నా వాటికి నిధుల కేటాయింపుపై ప్రస్తావనే లేదు' అని హరీశ్‌రావు మండిపడ్డారు.

### 24 గంటల కరెంట్ ఎక్కడ..?

రైతు బీమాకు కేటాయింపులు ఎక్కడ ? అని నిలదీశారు. పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన మాటలు బోగస్‌గా మారాయని ఆరోపించారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని విమర్శించారు. 24 గంటల కరెంట్ సరఫరాను రాష్ట్రంలో ఎక్కడ ఇస్తున్నారో చూద్దాం పదండి.. లాగ్ బుక్‌లు పరిశీలిద్దాం రావాలని సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీలపై చట్టం చేస్తామని చెప్పారని.. అసెంబ్లీ రెండు సమావేశాలు అయిపోతున్నాయి ఎక్కడ చట్టం. ? చేశారని ప్రశ్నించారు. వంద రోజుల్లో హామీలు అమలు చేయలేమని కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందన్నారు. కాంగ్రెస్ పచ్చి అబద్ధాలు చెబుతోందని ఆక్షేపించారు. జనవరి నెల ఆసరా పింఛన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని ధ్వజమెత్తారు. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదన్నారు. ఉద్యోగులకు పీఆర్సీ, పెండింగ్ డీఏలు ఇవ్వాల్సి ఉన్నా.. వాటికి నిధుల కేటాయింపుపై ప్రస్తావనే లేదని హరీశ్ రావు మండిపడ్డారు.

## అంకెల గారడీ, మాటల గారడీ

-మొదటి పేజి తరువాయి


రూ.8 వేల కోట్లు కేటాయించి బీసీలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీల్లో రైతులకు ఇచ్చిన గ్యారెంటీ అమలు కానట్టేనని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశజనకంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సికింద్రాబాద్‌లో శనివారం జరిగిన సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారెంటీల అమలుకు లక్షా 25 వేల కోట్లు అవసరమైతే బడ్జెట్‌లో మాత్రం కేవంల రూ. 53వేల కోట్లు కేటాయించారని విమర్శించారు. 'సీఎం రేవంత్‌రెడ్డి బుడ్డర్‌ఖాన్‌లా మాట్లాడుతున్నాడు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామనడం విడ్డూరంగా ఉంది. ప్రతి మీటరుకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ ఇవ్వకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం. తెలంగాణ జల హక్కులను కృష్ణాబోర్డుకు అప్పగించడాన్ని నిరసిస్తూ 13న నల్గొండలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నాం' అని కేటీఆర్ తెలిపారు.



## సీఎం రేవంత్ రెడ్డి పర్ఫెక్ట్ లీడర్: కేఏ పాల్



**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి పర్ఫెక్ట్ లీడర్ అని ప్రజాశాంతి పార్టీ నేత కేఏ పాల్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు అయిపోగానే సీఎం రేవంత్ రెడ్డి తాను విదేశీ పర్యటనలకు వెళ్ళాలనుకుంటున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించనున్నామని వెల్లడించారు. ఈ మేరకు అసెంబ్లీ ఆవరణలో కేఏ పాల్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసేందుకు అసెంబ్లీకి వచ్చినట్లు తెలిపారు. అదానీ, అంబానీకి 25 లక్షల కోట్ల రూపాయిలు మాఫీ చేశారని కేఏ పాల్ ఆరోపించారు. గత 10 ఏండ్లలో 12 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆర్థిక బడ్జెట్ ను చక్కదిద్దాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి మంచి చేస్తున్నాడని అన్నారు.

# సంపాదకీయం

## సముద్రపు దొంగలకు భారత్ చెక్!

అరేబియా సముద్రం హిందూ మహా సముద్రానికి వాయువ్య భాగంలో ఉంది. ఎర్ర సముద్రాన్ని కలుపుతూ గల్ఫ్ ఆఫ్ ఒమన్ చేరుకునేందుకు ఇదో మంచి మార్గం. పశ్చిమాన అరేబియన్ ద్వీపకల్పం, తూర్పున భారత ఉపఖండం సరిహద్దులుగా ఉన్న అరేబియా సముద్ర తీరాన, యెమెన్, ఒమన్, పాకిస్తాన్, ఇరాన్, భారత్, మాల్దీవులు ఉన్నాయి. ఎక్కువ సంఖ్యలో నౌకాశ్రయాలు, పోర్టులను కలుపుతూ విస్తరించిన ఉన్న అరేబియా సముద్రం వాణిజ్యపరంగా కీలకమైన సముద్ర మార్గంగా చెప్పుకోవచ్చును. అంతర్జాతీయ వ్యాపారాలకు ముఖ్యమైన రవాణా మార్గంగా మారింది. కేవలం రవాణా మార్గమే కాదు. ఇక్కడ సహజ సిద్ధమైన చమురు, వాయు నిక్షేపాలు కూడా విస్తారంగా ఉన్నాయి. భారత్, ఇరాన్, అమెరికా దేశాలకు చెందిన నౌకాదళాలకు ఈ మార్గంలో పెద్ద సంఖ్యలో బేస్లు ఉన్నాయి. ఈ ప్రాంతాన్ని ఆయా దేశాల భద్రతా సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుంటాయి. దేశ భద్రత, స్థిరత్వం, వాణిజ్య కార్యకాపాల దృష్ట్యా భారత్‌కు అరేబియా సముద్ర ప్రాంతం ఎంతో ముఖ్యమైనది. అరేబియా సముద్రంలో ఎలాంటి ఉద్రిక్తతలు ఏర్పడకపోతేనే ప్రపంచ దేశాలకు వాణిజ్యపరంగా ఎటువంటి ఇబ్బందులు ఎదురుకావు. అరేబియా సముద్రంలో ఏర్పడే స్థిరత్వమే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై నేరుగా ఆ ప్రభావం చూపిస్తుంది. ఎందుకంటే, ఆఫ్రికా, మధ్యప్రాచ్య దేశాల్లోని కార్మిక రంగం, ఉత్పాదక పరిశ్రమలు, ఆసియా దేశాలు, సహజ వనరులు సమృద్ధిగా ఉన్న దేశాల వాణిజ్య కార్యకాలాపాలు నిరంతరాయంగా జరగాలంటే అరేబియా సముద్ర రవాణా మార్గంలో ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకూడదు. గతంలోనూ అరేబియా సముద్రంలో సముద్రపు దొంగలు దాడులు జరిగేవి. కానీ ఈ స్థాయిలో ఇంతకు ముందు ఎప్పుడూ చోటు చేసుకోలేదు. మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవలి కాలంలో దాడులు గణనీయంగా పెరిగాయి. తిరుగుబాటుదారుల సంఖ్యకూ అందుకు సమానంగానే పెరిగింది. వారికి డబ్బు కావాలి. అందుకోసం సముద్ర మార్గాలను వారు ఎంచుకుంటున్నారు. ఎందుకంటే సముద్రంలో దాడులు చేయడానికి భారీ ఆయుధాలు అవసరముండదు. ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్ దేశాల్లో పెరుగుతోన్న అంతర్గత కల్లోలాలు సముద్రంలో నౌకలపై దాడులు పెరగడానికి కారణం అవుతున్నాయి. యెమెన్, సూడాన్లతో పాటు పలు మిడిల్ ఈస్ట్ దేశాలలో నెలకొన్న గందరగోళ పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకునే బృందాలకు డబ్బు అవసరం. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని, దాడులకు పాల్పడుతున్నారు. వాణిజ్య మార్గాలను ఆధీనంలోకి తెచ్చుకోవడం ద్వారా డబ్బు సంపాదించొచ్చని వారు భావిస్తున్నారు. హిందూ మహా సముద్ర తీరాన ఉన్న దేశాలకు ఇటీవలి కాలంలో చైనా కీలక భాగస్వామిగా మారింది. చైనా చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్, ది మారిటైమ్ సిల్క్ రోడ్ ప్రాజెక్టులతో ఆయా దేశాల మధ్య ఆర్థిక, సైనిక అంశాలపరంగా పరస్పర సహకారం అందించుకునేందుకు వేదికగా మారాయి. ఆ దేశాల్లో చైనాకు ప్రాధాన్యత అంతకంతకూ పెరుగుతున్న కారణంగా భారత్ మరింత దృష్టి సారించాల్సిన పరిస్థితి నెలకొంది. 2017లో జిబౌతిలో తొలి మిలిటరీ బేస్‌ను చైనా ఏర్పాటు చేసుకుంది. ఇప్పటికే అక్కడ ఫ్రాన్స్, జపాన్, అమెరికా దేశాలు మిలిటరీ బేస్‌లను కూడా ఏర్పాటు చేసుకున్నాయి. ఇదిలా ఉంటే సముద్రపు దొంగల ముప్పు కూడా రోజురోజుకూ పెరుగుతూ వస్తోంది. దీనికి తాజా ఉదాహరణే గత నెలలో అరేబియా సముద్రంలో సముద్రపు దొంగల దాడికి గురైన మాల్టా నౌకను భారత నౌకాదళం రక్షించింది. డిసెంబర్ 23వ తేదీన ఎంవి కెమ్ ప్లుటో అనే పేరు గల లైబీరియా దేశానికి చెందిన వాణిజ్య నౌకపై డ్రోన్ దాడి జరిగింది. మంగుళూరుకు వస్తోన్న ఆ నౌకలో 22 మంది సిబ్బంది ఉండగా వారిలో 21 మంది భారతీయులు ఉన్నారు.ఈ దాడి తర్వాత ఎర్రసముద్రంలో గాబన్ దేశానికి చెందిన ఎంవి సాయిబాబా ఆయిల్ ట్యాంక్‌పై కూడా డ్రోన్ దాడి జరిగింది. ఆ సమయంలో అందులో 25 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. ఈ ఘటనలన్నీ ఇండియా ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ పరిధిలోనే చోటు చేసుకుంటున్నాయని భారత నౌకాదళం స్పష్టం చేసింది. జలాంతర్గ మార్గాల్లో నౌకలపై జరుగుతున్న సందర్భంగా ఆయా నౌకల్లో భారతీయ సిబ్బందే పెద్ద సంఖ్యలో ఉండడం ఇక్కడ ఆందోళనలకు దారి తీస్తున్న సంఘటనలు. ఈ కారణంగా దాడులను తిప్పికొట్టడం, దీటుగా దాడులకు సన్నద్ధం కావడం భారత్‌కు అనివార్యంగా మారింది. ఇప్పటికే ఐదు యుద్ధ నౌకలను అరేబియా సముద్రంలో మోహరించింది భారత్.అంతేకాక సముద్ర మార్గంపై గస్తీ నిర్వహించేందుకు విమానాలు, డ్రోన్లతో నిఘా పెంచింది. దాడులు చేస్తే సహించే పరిస్థితుల్లో తాము లేమని భారత్ తన చర్యలతో శత్రు దేశాలకు చెప్పకనే చెప్పింది. ఈ ఆపరేషన్ వాణిజ్యపరంగా భారత్‌కు చాలా ముఖ్యమైనది. ఎందుకంటే అరేబియా సముద్రం గుండా వాణిజ్య నౌకలు అటు మధ్యధరా సముద్రం వైపు, సూయజ్ కాలువ వైపు ప్రయాణం చేస్తాయి. సూయజ్ కెనాల్ ప్రపంచ దేశాలకు ఎంతటి కీలకమైన మార్గమో ప్రత్యేకంగా చెప్పాల్సినపనిలేదు. ఈ మార్గం గుండా యూరోపియన్ దేశాలకు, అమెరికాకు వాణిజ్యపరమైన రవాణా జరుగుతుంది' అని అరవింద్ యెల్లేరి వివరించారు. భారత్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని భావిస్తూ చైనా వైపు మొగ్గు చూపుతున్న దేశాలకు భారత్ సామర్థ్యం గురించి చెప్పకనే, ఓ సందేశాన్ని ఇచ్చినట్లే ఆయన స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లలో భారత నౌకాదళాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కార్యాచరణను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తూ వస్తోంది. దాని ఫలితం ఇప్పుడు కనిపిస్తోంది. అరేబియా సముద్రంలోని సోమాలియా తీరంలో భారత నౌకాదళం చేపట్టిన ఆపరేషన్ భారత నౌకాదళ సమర్థతకు, సాహసానికి, సముద్రపు హైజాకర్లకు తగిన రీతిలో బుద్ధి చెప్పగలరనేందుకు ప్రత్యక్ష సాక్ష్యం ఈ సంఘటన. భారత నౌకా దళంపై భారీ పెట్టుబడులు పెట్టారు. ఇలాంటప్పుడు కాకపోతే ఇంకెప్పుడు భారత నౌకాదళ సామర్థ్యాన్ని చూపే వీలు కలుగుతుంది? ఇక భూభాగంలోనే కాదు, సముద్ర భాగంలోనూ భారత్‌ను ఢీకొట్టేవారు లేరని భారత నావికాదళం మరోసారి తన తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది.

# అజరామరం ఆ గానం

భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు. కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతా భ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్రయించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయనగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు. తర్వాత కళాశాలలో చేరి, 4ఏళ్ళ కోర్సును రెండేళ్లకే పూర్తి చేశారు. కొన్నాళ్ళు విజయ నగరంలో కచేరీలు చేసి స్వగ్రామం చౌటపల్లికి చేరుకుని, ఉత్సవాలలో, వివాహ తదితర సందర్భాలలో గాన



కచేరీలు చేసి, పాఠాలు నేర్పారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, రెండేళ్ళు అలీపూర్ జైల్లో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1944 మార్చి 4న తమ మేనకోడలు సావిత్రిని పరిణయమాడారు. తమ వివాహ సందర్భంలో స్వయంగా సంగీత కచేరీ చేశారు. అత్తవారి ఊరిలో సముద్రాల రాఘవాచారిని కలవగా, ఆయన సూచనపై, రెండు మాసాలు కచేరీలు చేసి, సమకూర్చుకున్న డబ్బుతో, అప్పు చేసి మద్రాసుకు చేరుకున్నారు. రాఘవాచారి ద్వారా నాటి సినీ ప్రముఖులైన చిత్తూరు నాగయ్య, బి.ఎన్.రెడ్డిల సమక్షంలో పాటలు పాడి, ప్రశంసాపాత్రు లైనారు. పానగల్ పార్కులో నిద్రిస్తూ సముద్రాల చొరవతో మద్రాసు రేడియో కేంద్రంలో లలిత సంగీత గాయకునిగా అవకాశం పొందారు.

కొన్ని గీతాలు రచించి, స్వరకల్పన చేసి, స్టేషన్ ద్వారా పాడారు. తర్వాత కాలంలో భువన విజయం పేరుతో వాటిని గ్రంథస్థం గావించారు. సినిమాలలో చిన్నచిన్న వేషాలు వేసారు. "స్వర్గసీమ" చిత్రంలో తొలిసారి నాగయ్య, బి.ఎన్.రెడ్డిలు అవకాశం ఇవ్వగా, భానుమతితో పాడిన పాటకు 118 రూపాయల పారితోషికం పొందారు. భానుమతి రామకృష్ణలు తీసిన రత్నమాల చిత్ర సహాయ సంగీత దర్శకత్వ అవకాశం పొంది, తర్వాత బాలరాజు, మనదేశం లకు సంగీత దర్శకులైనారు. 1951లో విడుదలైన "పాతాళ భైరవి" ఘన విజయం ఘంటసాలకు ఎనలేని పేరు తెచ్చి పెట్టింది. మల్లీశ్వరి తర్వాత 1953లో దేవదాసు, 55లో అనార్కలి, 57లో మాయాబజార్ లాంటి హిట్ సినిమాలు ఘంటసాలను సాటిలేని మేటి గాయకునిగా నిలబెట్టాయి. 1970 వరకూ హీరో లకు, విలన్లకు, కమేడియర్లకు పాడిన ప్రతి పాటా మాస్టరుదే కావడంతో ఆయన సినీ సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని మహారాజయ్యారు. 1970లో పద్మశ్రీ పురస్కారం గ్రహించారు. 71లో ఐరోపా, అమెరికాలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఆరోగ్యం క్రమేపీ క్షీణించి చివరకు 1974 ఫిబ్రవరి 11న యావదాంధ్ర సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచి, స్వర్గస్తులైనారు. కరుణశ్రీ, జాషువా, మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి వారి ప్రశంసలకు పాత్రులై, వారి రచనలను వీధి పాటలుగా, నూతన ఒరవడితో శైలితో పద్యాలుగా, సామాన్య జన బాహుళ్యానికి అందుబాటులోకి తెచ్చిన ఘనత మాస్టారుదే. సాంప్రదాయ సంగీతానికి భంగం వాటిల్ల నీయకుండా, సామాన్య సంగీత ప్రియులకు సైతం హృదయ రంజకంగా పాడిన "శేషశైలావాసా", "ఏడు కొండ స్వామి", రహస్యం, లవకుశ, నర్తనశాల, ఒకటేమిటి పాడిన పాటలెన్నో పండిత పామర ప్రశంసాపాత్రాలైనాయి. జన్మతః లభ్యమైన సుమధుర గంభీర గాత్రంతో గానం చేసిన "భగవద్గీత అజరామర సుస్వరాన్ని కలిగిన ఘంటసాలను అనునిత్యం స్మరణీయునిగా చేస్తూనే ఉంది.

# ధర్మపురితో పివి అనుబంధం...

పాములపర్తి వెంకట నరసింహా రావుకు ధర్మపురి క్షేత్రంతో అవినాభావ సంబంధం ఉంది. బ్రాహ్మణ అగ్రహారమైన ధర్మపురి వాసులతో బంధుత్వం లేకున్నా, ఇక్కడి శ్రీ నృసింహ గురు పీఠంతో, అలాగే సమకాలీన రాజకీయాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉన్న, నాయకులతో గల సన్నిహిత సంబంధాల దృష్ట్యా, తరుచుగా వి.వి. క్షేత్రానికి వస్తూ పోతూ ఉండేవారు. అష్టాదశ పురాణములను ఔపోసనం పట్టి, నిత్య పురాణ ప్రవచనాలతో భక్తులను ఆధ్యాత్మిక లోకాలలో విహరింప చేసిన, అపర శుక యోగేంద్రునిగా పేరుగాంచిన గుండి రాజర్షి వద్దకు వచ్చి, శ్రద్ధగా విని, సందేహ నివృత్తి చేసుకున్న నేపథ్యం, అపర ధన్వంతరి, నాటక సంస్థ స్థాపకులు, దర్శకులు, బహుముఖ ప్రజ్ఞాశాలి కాసర్ల వేంకట రాజయ్య, కొరిడే కిష్టయ్య, వొజ్జల కోటయ్య, పాత కాంతయ్య, పెండ్యాల లక్ష్మీ నరహరి, పానుగంటి బాపు, తదితరులతో, కొరిడే కిష్టయ్య ఇంటి అరుగుపై రోజుల కొద్దీ రాజకీయ చర్చలు చేసిన విషయాలు క్షేత్ర పాతతరం వారికి నిత్య జ్ఞాపకాలుగా ఉన్నాయి. 1967లో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా, లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న పి.వి. తర్వాత సీఎం బ్రహ్మానంద రెడ్డి, ఆర్థిక మంత్రి మర్రి చెన్నారెడ్డిలతో చర్చించి, స్థానికులు స్వాతంత్ర్య సమర యోధులు సమరయోధుడు కే.వీ. కేశవులకు ఏక సభ్య దేవస్థాన పునరుద్ధరణ కమిటీ బాధ్యులుగా నియమింప చేసి, దేవాలయాల అభివృద్ధికి, శ్రీ వెంకటేశ్వర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలకు పి.వి. చేయూత అందించారు.

ధర్మపురి క్షేత్రంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం సహకారంతో నిర్వహించ బడిన శ్రీ రాజ రాజేశ్వర



వెంకటేశ్వర సంస్కృత పాఠశాల కోసం శాశ్వత భవనం నిర్మించాలని, నాటి దేవస్థాన పాలక వర్గ కమిటీకి సూచించి, 1970 అక్టోబర్ 2న రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా, శంకు స్థాపన చేశారు. తర్వాత సదరు పాఠశాల భవనం 1976 ఆగస్టు 11న నాటి రాష్ట్ర వ్యవసాయ, రవాణా శాఖల మంత్రి జువ్వాడి చొక్కారావు, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి రాజా సాగి సూర్య నారాయణ రాజు చేతుల మీదుగా ప్రారంభం చేసుకోవడం జరిగింది. 1971 శాసనసభ సార్వత్రిక ఎన్నికల సమయంలో సీఎం హెూదాలో నాటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి. రాములుకు మద్దతుగా ధర్మపురి లో ప్రచార సభలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా గోదావరి నుండి త్రాగు నీటి సరఫరా పథకం మంజూరీ ఇచ్చి, దివంగత ఎమ్మెల్యే వెలిచాల జగపతి రావును నీటి సరఫరా పథకం పనులు చేయాలని కోరడం జరిగింది.

తమ సన్నిహితులు రొట్టె విశ్వనాథ శాస్త్రి కోరిక పై స్థానిక లక్ష్మీ నరసింహ సంస్కృతాంధ్ర డిగ్రీ ప్రాచ్య కళాశాల శాశ్వత భవన నిర్మాణం చేపట్టాలని నాటి కరీంనగర్ కలెక్టర్ కే. ఎస్. శర్మను ఆదేశించారు. సదరు కళాశాల భవనాన్ని లాభాపేక్ష లేని స్థానిక కాంట్రాక్టర్ సంగి కిష్టయ్య నిర్మాణం గావించారు. నాటి ఎమ్మెల్యే జువ్వాడి రత్నాకర్ రావు అభ్యర్థనపై పలు నిధులు మంజూరు చేశారు. 1945 నుండి పి.వి.కి ధర్మపురి నేతలతో సన్నిహిత సంబంధాలు ఉండేవని, ఆయన సమకాలిక నేత, పలువురు కాంగ్రెస్ అగ్ర నాయకు లతో సాన్నిహిత్యం కలిగి ఉన్న దాదా గారి కిషన్ రావు చెప్పేవారు. క్షేత్రంలో గోదావరి రక్షిత మంచినీటి సరఫరా పథకం, తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మశాల, సంస్కృత పాఠశాల భవనం, ఓరియంటల్ డిగ్రీ కళాశాల భవనం పి.వి. చొరవ వల్లనే సాధ్య మైనాయని పి.వి. సన్నిహితులు, ప్రభుత్వ సన్మానితులు, నరసింహ పీఠ నిర్వాహక బాధ్యులు బ్రహ్మశ్రీ రొట్టె విశ్వనాథ శాస్త్రి చెపుతుండే వారు. సాంప్రదాయ పద్య నాటకంలో తన ప్రదర్శన తిలకించి "నట కిరీటి" బిరుదుతో గౌరవించి, సన్మానించిన సంఘటనను, తమ ఇంటిలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యాలయంలో నెల రోజులు బిజీగా పార్టీ పటిష్టతకు అంకిత భావంతో పనిచేసిన, తనతో పాటే నిద్రించిన నేపథ్యాన్ని విశ్వనాథ శాస్త్రి తరుచూ గుర్తు చేసుకునే వారు.

# ఎక్స్ కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్


19 వ శతాబ్దం సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగం. అలాంటి యుగంలో భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ విల్హెల్మ్ కాన్రాడ్ రాంట్జెన్ ఒక వింతను కనుగొన్నాడు, దానిని చాలా మంది నమ్మలేదు. రాంట్జెన్ యొక్క ఆవిష్కరణ వార్తలు జనవరి 1896 ప్రారంభం నుండి ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించాయి. శాస్త్రవేత్తలు సైతం నివేదికలను ప్రాక్టికల్ జోకర్ ఉపాయం అని కొట్టి పారేశారు.రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగంలో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఆయన కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగం లోనె కాక భద్రతా రంగంలో ఉపయోగ పడుతున్నాయి. విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మర్చి 27,1845 – 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యలుల అవధులలో గల ఎక్స్– కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టిక లో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు.

రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెస్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యాభ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరుటకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడరల్ పాలిటెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యాలయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్త్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు. 1874 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అద్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హెూహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అద్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తించాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్థనపై మంచ్ యూనివర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్ట్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డో లతో పని చేశాడు. ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది. రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయగలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడించాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం – శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణ భూతమైనది.

## దక్షిణ తెలంగాణ రాజకీయాలపై

# కృష్ణా జలాల ప్రభావం





కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్

**హైదరాబాద్ :** ఒకరిది పట్టు నిలుపుకొనే ప్రయత్నం.. మరొకరిది తిరిగి పట్టు నిరూపించుకునే తాపత్రయం... కోల్పోయిన చోట వెదుక్కోవా లన్న సూక్తికి కట్టుబడినట్లు.. ప్రధాన ప్రతిపక్షం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎత్తులు వేస్తుంటే.. తమకు అత్యంత బలమున్న చోట ఇతరులకు చిన్న అవకాశం కూడా ఇవ్వొద్దన్న రీతిలో అధికార కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.రెండు పార్టీల వ్యూహ ప్రతివ్యూహాలకు జలజగడం ప్రధాన కేంద్రంగా మారగా.. దానికి నల్గొండ వేదికవుతోంది. తెలంగాణలో అధికారం కోల్పోయేలా.. 2023 శాసన సభ ఎన్నికల్లో తమను దెబ్బతీసిన దక్షిణ తెలంగాణ నుంచి లోక్ సభ ఎన్నికల సమర శంఖం పూరించాలన్నది బీఆర్ఎస్ వ్యూహంగా కనిపిస్తోంది.2014, 2018 ఎన్నికల్లో అధిక సీట్లు దక్కించుకుని రెండు సార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కు మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాలు ఈ సారి పెద్ద దెబ్బకొట్టాయి. ఈ కారణంగానే బీఆర్ఎస్ అధికారానికి దూరం కావాల్సి వచ్చింది.లోక్ సభ ఎన్నికల్లో ఈ సారి ఆ పరిస్థితిని తారుమారు చేయాలని బీఆర్ఎస్ జల ఉద్యమానికి సిద్ధమవుతోంది. ఈ నెల 13వ తేదీన నల్గొండలో భారీ బహిరంగ సభ జరపాలని నిర్ణయించింది.క్రిష్ణా నదిపై ఉన్న సాగునీటి ప్రాజెక్టులను క్రిష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు (కె.ఆర్.ఎం.బి)కి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించిందని, దీనివల్ల తెలంగాణ జుట్టును కేంద్రం చేతిలో పెట్టడమేనని విమర్శిస్తూ, కాంగ్రెస్ చేసిన ఈ చర్య వల్ల క్రిష్ణా నదీ పరీవాహక జిల్లాల తాగు, సాగునీటికి తండ్లాడాల్సి వస్తుందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బీఆర్ఎస్ భావిస్తోంది.అయితే.. తెలంగాణ శాసన సభ ఎన్నికల ఓటింగ్ కు ఒక రోజు ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నల్గొండ జిల్లా పరిధిలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకుపై దాడి చేసింది. తమ పోలీసులను, ఇరిగేషన్ అధికారులను పంపించి బలవంతంగా 2వేల క్యూసెక్కుల నీటిని తరలించుకు పోయింది.అప్పటి తెలంగాణ ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తుండిపోయింది. ఈ వ్యవహారమంతా ఆ సమయంలోని తెలంగాణ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం జగన్ పరస్పర అవగాహనతోనే చేసిన పని అని, తెలంగాణలో అధికారానికి దూరం అవుతున్నామని భావించిన కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్ రగిలించి ఓట్లు దండుకునేందుకు పన్నిన కుయుక్తిగా కాంగ్రెస్ ప్రచారం చేసింది.రాష్ట్రం ప్రభుత్వం మారాక.. క్రిష్ణా నదిపై ప్రాజెక్టుల నిర్వహణపై కె.ఆర్.ఎం.బి గతేడాది డిసెంబరు 17వ తేదీన ఒక సమావేశం కూడా జరిపింది. ఈ సమావేశం మినిట్స్ బయటకు రావడంతో, క్రిష్ణానదిపై ఉన్న శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణను కె.ఆర్.ఎం.బి పరిధికి ఇచ్చివేసినట్లు బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది.అది గత ప్రభుత్వ హయాంలో జరిగిందని, తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. ఈ విషయంలో అమీతుమీ తేలుచుకునేందుకు ఇరు పార్టీలు సిద్ధపడుతున్నాయి.క్రిష్ణా ప్రాజెక్టుల నిర్వహణ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకుని వచ్చే లోక్ సభ ఎన్నికల్లో లబ్ధిపొందాలని బీఆర్ఎస్ చూస్తోంది. ఈ నెల 13వ తేదీన నల్గొండలో భారీ బహిరంగ సభను తలపెట్టింది. దీనికోసం ఇప్పటికే నియోజకవర్గాల వారీగా మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులను ఇన్ ఛార్జులుగా నియమించింది.ప్రతీ నియోజకవర్గం నుంచి కనీసం 15వేల మందిని సమీకరించాలని నిర్ణయించింది. దీనికి ప్రతిగా కాంగ్రెస్ సైతం కనీసం రెండు లక్షల మందికి తగ్గకుండా నల్లగొండలోనే ఓ బహిరంగ సభను జరపాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది.ఈ మేరకు నల్గొండ జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి మధ్య చర్చ కూడా జరిగిందంటున్నారు. ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీని రప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. క్రిష్ణా ప్రాజెక్టుల నిర్వహణ అంశం ఎజెండగా కాంగ్రెస్, బీఆర్ఎస్ లు పన్నుతున్న ఎన్నికల వ్యూహాలు ఆసక్తి గొల్పుతున్నాయి.

# నల్గొండ ప్రధాన పార్టీల్లో ఆశావహులు




**నల్గొండ :** అధికార కాంగ్రెస్ పార్టీలో టికెట్లకు యమ డిమాండ్ కనిపిస్తోంది. గత ఏడాది డిసెంబరులో జరిగిన తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 11 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది.దీంతో సహజంగానే కాంగ్రెస్ నుంచి ఎంపీ టికెట్లకు డిమాండ్ పెరిగింది. ఒక్కో లోక్ సభా నియోజకవర్గం పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా.. నల్లగొండ ఎంపీ సీటు పరిధిలో.. నల్గొండ, దేవరకొండ, నాగార్జున సాగర్, మిర్యాలగూడెం, హుజూర్ నగర్, కోదాడ స్థానాలు కాంగ్రెస్ చేతిలో ఉండగా, ఒక్క సూర్యాపేట మాత్రమే బీఆర్ఎస్ వద్ద ఉంది.భువనగిరి ఎంపీ సీటు పరిధిలోని జనగామ అసెంబ్లీ స్థానం బీఆర్ఎస్ చేతిలో ఉండగా, మిగిలిన ఆలేరు, భువనగిరి, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు, ఇబ్రహీంపట్నం ఆరు సెగ్మెంట్లు కాంగ్రెస్ చేతిలో ఉన్నాయి.ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకునే కాంగ్రెస్ ఎంపీ టికెట్ల కోసం పోటీ పడుతున్నారు. నల్గొండ ఎంపీ సీటుకు ఇప్పటికే పలువురు దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి, సూర్యాపేట నాయకుడు పటేల్ రమేష్ రెడ్డి, కోమటిరెడ్డి ప్రధాన అనుచరుడు నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ఇంకా మరికొందరు దరఖాస్తు చేసుకున్నారు.భువనగిరి టికెట్ కు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోదరుని తనయుడు డాక్టర్ సూర్యపవన్ రెడ్డి ఆశపెట్టుకున్నారు. మరో వైపు నల్గొండ స్థానానికి కోమటిరెడ్డి కూతురు శ్రీనిధిరెడ్డి కూడా టికెట రేసులో ఉన్నారన్న ప్రచారం కాంగ్రెస్ లో జరుగుతోంది. మొత్తంగా నల్గొండ, భువనగిరి ఎంపీ టికెట్ల కోసం కాంగ్రెస్ లో వారసుల పోటీ ఎక్కువగా కనిపిస్తోంది.నల్గొండ ఎంపీ సీటుకు బీఆర్ఎస్ లో కూడా పోటీ కనిపిస్తోంది.. తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి నల్గొండ ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు. ఈ మేరకు ఆయనకు అధిష్టానం నుంచి హామీ కూడా లభించిందని చెబుతున్నా స్పష్టత కొరవడింది. ఈ సీటు నుంచి తాము కూడా పోటీ చేస్తామని కొందరు మాజీ ఎమ్మెల్యేలు చెబుతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది.భువనగిరి నుంచి అక్కడి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేరు వినిపించినా.. ఆయన సుముఖంగా లేరన్న ప్రచారం జరుగుతోంది. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జి.జగదీష్ రెడ్డికి దగ్గరి అనుచరుడిగా ఉన్న మరో నాయకుడి టికెట్ ఇప్పించే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. కాంగ్రెస్ తో పోలిస్తే.. బీఆర్ఎస్ లో టికెట్ల కోసం పెద్దగా పోటీ లేనట్లే కనిపిస్తోంది.మరో వైపు కేంద్రంలో ఈ సారి కూడా తమ పార్టీ అధికారంలోకి వస్తుందన్న ధీమాతో ఉన్న బీజేపీ నాయకులు ఎంపీ టికెట్ల కోసం ఎగబడుతున్నారు. నల్గొండ నుంచి గత 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలైన జితేంద్ర కుమార్, ప్రముఖ న్యాయవాది నూకల నర్సింహారెడ్డి, నల్గొండ మున్సిపాలిటీలో బీజేపీ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ తదితరులు టికెట్ ఆశిస్తున్నారు.భువనగిరిలో మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తనకు టికెట్ వస్తుందన్న ధీమాతో ఉన్నారు. ఆయన 2014లో బీఆర్ఎస్ నుంచి ఇక్కడ ఎంపీగా గెలిచారు. 2019 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో ఆయన బీఆర్ఎస్ ను వీడి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇపుడు తనకు టికెట్ వస్తుందన్న విశ్వాసంతో ఉన్నారు. ఇంకా... బీజేపీ నుంచి గంగిడి మనోహర్ రెడ్డి, శ్యాంసుందర్ రావు తదితరులు టికెట్లు ఆశిస్తున్నారు.

# ఒక రేషన్ కార్డు.. ఒక మీటర్.. ఒక కుటుంబం



**హైదరాబాద్ :** అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేందుకు కసరత్తు చేస్తోంది. ఈనెలలోనే పథకం అమలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత ఉచిత విద్యుత్ హామీ అమలు చేస్తారని తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. అయితే ఇందులో ఉచిత విద్యుత్ పొందేందుకు కొన్ని షరతులు పెట్టింది. తెల్ల రేషన్‌కార్డును తప్పనిసరి చేసింది. ప్రతినెలా 200 యూనిట్లకన్నా తక్కువ విద్యుత్ వాడే వారికి ఈ ప్రయోజనం లభిస్తుంది. ఒకటికంటే ఎక్కువ మీటర్లు ఉన్నవారికి ఇది వర్తించదు. అద్దె ఇళ్లలో ఉంటున్నవారు కూడా ఉచిత విద్యుత్ పథకానికి అర్హులే. హైదరాబాద్ వంటి నగరాల్లో అద్దె చెల్లించి నివసించే వారు, ప్రస్తుతం ఉంటున్న మీటరు నంబర్‌తో, రేషనకార్డు, ఆధార్ కార్డు జతచేయాల్సి ఉంటుంది. ఏ ప్రాంతంలో కూడా ఇక దరఖాస్తు చేసి ఉండకూడదు. సొంత గ్రామంలో ఇల్లు ఉండి హైదరాబాద్‌లో అద్దెకు ఉంటున్నవారు ఏదో ఒక్కచోట మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. రెండుచోట్ల లబ్ధి పొందడం కుదరదు.ఒక్క రేషన్ కార్డుతో ఒక్క కుటుంబానికి మాత్రమే లబ్ధి చేకూరుతుంది. రేషన్ కార్డులో పేరు ఉండి. పెళ్లి తర్వాత వేరుపడిన వారికి గృహజ్యోతి వర్తించదు. తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఒక రేషన్ కార్డు, ఒక మీటర్, ఒక కుటుంబం మాత్రమే అనుసంధానం చేస్తారు.మీటర్ రీడింగ్ తీసే సిబ్బందితోనే లబ్ధిదారులను గుర్తిస్తారు. ఇప్పటికే ఈ ప్రక్రియ చాలాచోట్ల ప్రారంభమైంది. మీటర్ రీడర్‌కు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ లింక్ చేసి రీడింగ్ తీస్తారు. ఎవరైతే 200 లోపు యూనిట్ల విద్యుత్ వాడుతున్నారో వారికి జీరో బిల్లు తీసి ఇస్తారు. ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మార్చి నుంచి గృహజ్యోతి పథకం అమలులోకి వచ్చే అవకాశం ఉంది. ఇది అమలులోకి వస్తే పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఊరట లభిస్తుంది.

## మండుతున్న ఎండలు



**హైదరాబాద్ :** మార్చి నెల రానేలేదు... మాడు పగలగొట్టేస్తున్నాయి ఎండలు. ఫిబ్రవరి మె?దటివారంలోనే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఓవైపు భానుడి భగభగలు.. మరోవైపు ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. బయట అడుగుపెడితే... కాళ్లు మాడిపోతున్నాయి. మాడు పగిలిపోతోంది. ఇవేం ఎండలురా బాబోయ్ అంటూ జనం అల్లాడిపోతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే... నడి వేసవిలో పరిస్థితి ఏంటని భయపడిపోతున్నారు. సాధారణంగా ఫిబ్రవరి నెలాఖరు నుంచి ఎండలు మెల్లమెల్లగా పెరుగుతూ వస్తాయి. ఏప్రిల్‌లో దంచికొడతాయి. కానీ... ఈఏడాది ఫిబ్రవరి మొదటి వారం నుంచి భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. బయటికి వెళ్తే.. తాట తీసేస్తున్నాడు. తెలంగాణ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాయి. ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లోనూ గరిష్ఠ ఉష్ణోగ్రత 38.4 డిగ్రీలు దాటేసింది. ఈ ఎండలకే తట్టుకోలేకపోతుంటే... వాతావరణ శాఖ... మాడుపగలగొట్టే మరో వార్త మోసుకొచ్చింది. మరో నాలుగు రోజులు ఇదే పరిస్థితి ఉంటుంది.. ఎండలు మరింత ముదురుతాయని వెదర్ రిపోర్ట్ చెప్తోంది. ఈ వార్త విని జనం మరింత బెంబేలెత్తుతున్నారు. ఈ ఎండలను ఎలా తట్టుకోవాలో అంటూ... తలలు పట్టుకుంటున్నారు. వేసవి మొదలే కాలేదు... ఇప్పుడు ఎండ వేడి భరించలేకపోతున్నామని వాపోతున్నారు. నిన్న ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువ కావడంతో ప్రజలు కూడా రోడ్ల మీదకు రావడానికి భయపడిపోతున్నారు. రాత్రి వేళ కూడా ఉక్కపోత తప్పడం లేదు. ఇప్పటి నుంచే ఇళ్లలో ఏసీలు, కూలర్లు... తెగ వాడేస్తున్నారు. ఉదయం ఎనిమిది గంటల వరకు మాత్రమే చల్లని గాలులు వీస్తున్నాయి. తర్వాత భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. అయితే.. ఇందులో కాస్త ఉపశమనం కలిగించే వార్త కూడా ఉంది. నాలుగు రోజులు ఎండలు దంచికొట్టిన తర్వాత.... ఐదు నుంచి ఆరు రోజుల పాటు వాతావరణం చల్లబడుతుందట. ఉదయం, రాత్రి వేళల్లో చల్లటి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఫిబ్రవరి 10, 11 తేదీల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్‌తోపాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చెదురుమదురు వర్షాలు కురిసే అవకాశం కూడా ఉందని చెప్పింది. ఆ కొన్ని రోజులు కాస్త సేదతీరగానే... మళ్లీ భానుడు విరుచుకుపడతాడని హెచ్చరిస్తోంది వెదర్ రిపోర్ట్. ఫిబ్రవరి 16వ తేదీ తర్వాత ఉష్ణోగ్రతలు పెరుగుతూనే పోతాయని తెలిపింది. హైదరాబాద్ విషయాన్ని వస్తే... ఈఏడాది కూడా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు ఖాయమని చెప్తున్నారు వాతావరణ శాఖ అధికారులు. ఇప్పటికే... పగటి ఉష్ణోగ్రతలతో నగరవాసులు ఉకిరిబికిరి అవుతున్నారు. ఇక... మార్చి, ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితులు ఎలా ఉంటాయోనని ఆందోళన చెందుతున్నారు. గత మూడు రోజులుగా... గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయి. జూబ్లీహిల్స్‌లో 38.6 డిగ్రీలు, సరూర్‌నగర్, చందానగర్‌లో 38.5, బేగంపేటలో 37.2, ఉప్పల్‌లో 37.6, శేరిలింగంపల్లిలో 37.8 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ వేసవిలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని... ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని అంటున్నారు నిపుణులు. లేదంటే వడదెబ్బ తగిలే అవకాశాలు కూడా ఉన్నాయని ఇప్పటి నుంచే హెచ్చరిస్తున్నారు

## వాలెంటైన్స్ డే వీక్‌లో నేడు టెడ్డీ డే




ఫిబ్రవరి 14వ తేదీన వాలెంటైన్స్ డేని జరుపుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రేమికులు జరుపుకోవడానికి రెడీ అవుతున్నారు. ఇప్పటికే 7 రోజుల పాటు ప్రేమికులు వివిధ రకాలుగా సెలబ్రేట్ చేసుకుంటారు.వాలెంటైన్స్ డే సెలబ్రేషన్స్ ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభమయ్యాయి. 7 రోజుల పాటు జరిగే ఈ వాలెంటైన్స్ వీక్‌లో నాల్గవ రోజున టెడ్డీ డే గా జరుపుకుంటున్నారు. ఈ రోజున చాలా మంది ప్రేమికులు తమ ప్రేమను వ్యక్తీకరించడానికి తమ స్నేహితురాళ్ళకు టెడ్డీ బేర్‌లను బహుమతిగా ఇస్తారు. అయితే ఈ టెడ్డీ డే ఎలా, ఎప్పుడు మొదలైందో తెలుసుకుందాం.. వాలెంటైన్స్ వీక్ ప్రతి ప్రేమ జంటకు పండుగ లాంటిది. ఈ వారంలో ప్రతి రోజు దాని స్వంత ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. మొదటి రోజు రోజ్ డే , తర్వాత ప్రపోజ్ డే , ఆ తర్వాత చాక్లెట్ డే, టెడ్డీ డే వస్తుంది. ప్రేమికులు టెడ్డీ డేని ఎందుకు జరుపుకుంటారు అనే ప్రశ్న చాలా మంది వ్యక్తులలో ముఖ్యంగా ఒంటరి వ్యక్తులలో ఖచ్చితంగా వస్తుంది. టెడ్డీ డే చరిత్రకు సంబంధించిన ఆసక్తికరమైన కథనాన్ని తెలుసుకుందాం. ఫిబ్రవరి నెలను సంవత్సరంలో అత్యంత రొమాంటిక్ నెలగా చెబుతారు. ఫిబ్రవరి మొదటి వారాన్ని వాలెంటైన్‌గా జరుపుకుంటారు. ఈ వారంలో నాలుగో రోజున టెడ్డీ డే జరుపుకుంటారు. ఈ రోజున జంటలు తమ భాగస్వామికి టెడ్డీ లేదా ఏదైనా మృదువైన బొమ్మను బహుమతిగా ఇస్తారు. ఫిబ్రవరి 14, 1902న అప్పటి అమెరికా అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ మిస్సిస్సిప్పిలోని ఒక అడవిలో వేటకు వెళ్లాడు. అతని భాగస్వామి హోల్ట్ కొలియర్ కూడా అతనితో వెళ్ళాడు. హోల్ట్ కొల్లియర్ కృష్ణ ఎలుగుబంటిని పట్టుకుని చెట్టుకు కట్టి చంపడానికి రాష్ట్రపతిని అనుమతి కోరాడు. అప్పుడు ఎలుగుబంటిని చూసి రాష్ట్రపతి హృదయం ద్రవించి, దానిని చంపడానికి అనుమతి ఇవ్వలేదు. నవంబర్ 16న, కార్టూనిస్ట్ క్లిఫోర్డ్ బెర్రీమాన్ రూపొందించిన 'ది వాషింగ్టన్ పోస్ట్' వార్తాపత్రికలో ఈ సంఘటన ఆధారంగా ఒక చిత్రాన్ని ప్రచురించారు. 'ది వాషింగ్టన్ పోస్ట్' వార్తాపత్రికలో ప్రచురితమైన చిత్రాన్ని చూసిన వ్యాపారవేత్త మోరిస్ మిచ్‌టామ్, పిల్లల కోసం ఎలుగుబంటి ఆకారపు బొమ్మను తయారు చేయవచ్చని అనుకున్నాడు. అతను దానిని తన భార్యతో కలిసి డిజైన్ చేసాడు. ఇద్దరూ టెడ్డీ అని పేరు పెట్టారు. వాస్తవానికి, ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ మారుపేరు టెడ్డీ, అందుకే వ్యాపార జంట ఆ బొమ్మకు టెడ్డీ అని పేరు పెట్టారు. ప్రెసిడెంట్ అనుమతి తీసుకున్న తర్వాత, అతను ఈ టెడ్డీని మార్కెట్లోకి విడుదల చేశాడు. వాలెంటైన్స్ వీక్‌లో టెడ్డీ డే జరుపుకోవడానికి అసలు కారణం అమ్మాయిలే. నిజానికి చాలా మంది అమ్మాయిలకు టెడ్డీ లాంటి సాఫ్ట్ టాయ్స్ అంటే చాలా ఇష్టం కాబట్టి వారిని సంతోషపెట్టేందుకు టెడ్డీ డే జరుపుకోవడం మొదలుపెట్టారు.

## ఇంజక్షన్ వికటించి చిన్నారులకు అస్వస్థత

**మచిలీపట్నం :** ఇంజెక్షన్ వికటించి ఏడుగురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. మచిలీపట్నంలోని సర్వజన ప్రభుత్వ ఆస్పత్రి పిల్లల విభాగంలో ఘటన చోటు చేసుకుంది. పిల్లల విభాగంలో మొత్తం 15 మందికి చికిత్స వైద్యులు ఇస్తున్నారు. రోజూ మాదిరిగానే శుక్రవారం రాత్రి డాక్టర్లు ఇంజెక్షన్ చేసారు. అర గంట తర్వాత చిన్నారులకు విపరీతమైన చలి జ్వరం రావడంతో వైద్యులుఅప్రమత్తమయ్యారు. వీరిలో ఏడుగురిని ఐసీయూకు తరలించారు. ప్రస్తుతం అందరి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

# స్థానిక వార్తలు

## సాహితీ వేదిక జిల్లా అధ్యక్షునిగా రామన అచ్యుతరావు



**వాస్తవ నేస్తం,వైరా:** పుడమి సాహితీ వేదిక సామాజిక సేవా విభాగం జిల్లాఅధ్యక్షునిగా రామన అచ్యుతరావు,ప్రధాన కార్యదర్శిగా తాటిపల్లి సుధీర్ ని నియమించి నియామక పత్రాలను పుడమి సాహితీ వేదిక జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డా.చిలుముల బాల రెడ్డి అందజెసారు. క్రమశిక్షణ గల వ్యక్తుల గా ఈ పదవులకు ఇరువురు మరింత వన్నె తెస్తారని పుడమి సాహితీ వేదిక సంస్థ బలోపేతానికి కృషి చేస్తారని మరింత బాధ్యతగా వ్యవహరిస్తారని కోరుకుంటూ వీరిని నియమించడం జరిగిందని చిలుముల బాల్ రెడ్డి తెలియచేశారు. అచ్యుతుకు జిల్లా పదవి రావడం పట్ల పెనుగొండ ఉపేందర్ రావ్ దొడ్డ వరప్రసాదరావు మాదినేని లక్ష్మణరావు కట్ల రంగారావు. మాదినేని నాగ రాణి రంగా సత్యనారాయణ పుప్పాల అనంతరామయ్య మాదినేని దుర్గా ప్రసాద్ తదితరులు హర్షం ప్రకటించారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ అద్వర్యం లో లాప్టాప్ అందజేత




**వాస్తవ నేస్తం,వైరా:** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం పెళ్ళి రోజు జరుపుకుంటున్న లయన్ డాక్టర్ లగడపాటి శ్రీచరిత డాక్టర్ అవినాష్ ల మొదటి పెళ్ళి రోజు సందర్భం గా వారి ఆర్థిక సహాయం తో డిగ్రీ చదువుతున్న విద్యార్థిని వైరా కు చెందిన గుత్తా శ్రీనిజ కు లాప్టాప్ అందించారు. ఈ కార్యక్రమం లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు లాప్టాప్ లు అందజేయటం జరిగింది ఈ సందర్భంగా దాతలు అయిన శ్రీచరిత అవినాష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, లగడపాటిప్రభాకరరావు, పోతినేని భూమేష్ ,లగడపాటిలక్ష్మీరాజ్యం, తోటకూర శ్రీకాంత్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.

## గ్రూప్-4 ఫలితాల్లో మండల వాసికి రాష్ట్రస్థాయి మూడో ర్యాంక్



**వాస్తవ నేస్తం,భీంపూర్:** భీంపూర్ మండలం కరంజి(టీ) గ్రామానికి చెందిన బక్కి మమత,రమేశ్ ల కుమారుడు సాయికృష్ణ యాదవ్ తాజాగా ప్రకటించిన గ్రూప్-4 ఫలితాలలో రాష్ట్రంలో మూడవ ర్యాంకు సాధించి ఆదర్శంగా నిలిచాడు. తండ్రి రమేష్ పోలీసు హెడ్ కానిస్టేబుల్, సాయికృష్ణ విద్యబ్యాసమంతా ఆదిలాబాద్ జిల్లాలోనే జరిగింది. తల్లితండ్రుల ప్రోత్సాహం, ఉపాద్యాయులు, లెక్చరర్లు అందించిన ఉత్తమ భోదనతోనే అది సాధించగలిగానని ఈ సందర్భంగా సాయి కృష్ణ తెలిపారు. తమ కుమారుడికి రాష్ట్రస్థాయి ర్యాంకు రావడం పై తల్లితండ్రులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## సైడ్ డ్రెన్ పనులను ప్రారంభించిన ఎంపీటీసీ సోంటకే గజానంద్



**వాస్తవ నేస్తం,బజార్హత్నూర్:** మండలంలోని రాంపూర్ గ్రామంలో రూ.2.5 లక్షల ఎంపీటీసీ నిధులతో సైడ్ డ్రెన్ పనులకు ఎంపీటీసీ సోంటకే గజానంద్, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ లు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ.. ఎంపీటీసీ నిధులతో మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన తెలిపారు. తమ గ్రామానికి ఎంపీటీసీ నిధులు కేటాయించినందుకు ఎంపీటీసీని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అశోక్, మాధవ్ రాంజీ, తుకారం, గోవింద్, సీతారాం, రాంపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే సహించేది లేదు




**వాస్తవ నేస్తం,కోటగిరి:** కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే సహించేది లేదని మైనార్టీ నాయకులు అన్నారు. కోటగిరి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి వహిద్ మాట్లాడుతూ.. బుధవారం బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ స్పీకర్ స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయుడు డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి పై వాడు వీడు అనే అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. అవినీతి అక్రమాలకు నిలయంగా ఉన్న మీరు కాంగ్రెస్ నాయకుల గురించి విడ్డూరంగా ఉందని అయన అన్నారు. ఉన్నతమైన హోదాలలో ఉన్న మీరు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అయూబ్ అహ్మద్,ఫిరోజ్ ఖాన్, అమీర్ ఖాన్,ఎస్ కె జలీల్, మున్నీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే ఇంట్లో దొంగతనం

### - 91500/ నగదు, బంగారం దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు

**వాస్తవ నేస్తం,బోనకల్:** మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో మత్కాల అప్పారావు అనే వ్యక్తి ఇంట్లో పట్టపగలే శుక్రవారం దొంగతనం జరిగింది. అప్పారావు భార్య పొదుపు సంఘం ద్వారా తీసుకున్న 21500,తమ మిర్చి అమ్మగా వచ్చిన 70000 వేల రూపాయలను తమ బీరువా లాకర్లో పెట్టుకొని వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయం 9 గంటలకే చేనుకు వెళ్లగా, తిరిగి మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో తామ వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వచ్చి చూసేసరికి తమ ఇంటి తలుపులు పగలగొట్టి బీరువా యొక్క లాఖరు పగలగొట్టి అందులో వారు దాచిపెట్టిన 91500 నగదుతోపాటు, రెండు బంగారు చెవి దిద్దులు దింగిలించుకెళ్ళారని అప్పారావు తెలిపారు.బాధితుడు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో చోరీలు జరుగుతుండడంతో మండల వాసులు భయబ్రంతులకు గురవుతున్నారు. పోలీసు



అధికారులు నిఘా పెంచాలని పలువురు కోరుతున్నారు.

# కోదాడ మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం

### కోదాడ మున్సిపల్ చైర్మన్ గా సామినేని ప్రమీల

### వైస్ చైర్మన్ గా కందుల కోటేశ్వరరావు

**వాస్తవ నేస్తం,కోదాడ:** బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో శనివారం చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికను ఆర్డీవో సూర్యనారాయణ, కమిషనర్ వెంకటేశ్వర నాయక్ నేతృత్వంలో ఎన్నుకోవడం జరిగింది. మొత్తం కోదాడ మున్సిపాలిటీలో 35 కౌన్సిలర్లకు గాను ఒకరు మృతి చెందగా 34 మంది కౌన్సిలర్లు వున్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మొత్తం 29 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. కోదాడ చైర్ పర్సన్ గా సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ గా కందుల. కోటేశ్వరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారి కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్ లను మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు, చింతకుంట్ల.లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తవరపు. పాండురంగారావు, పారా. సీతయ్య, వంగవీటి. రామారావు, మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ పార్టీలకు చెందిన నాయకులు శాలువా బొకేలు అందజేసి ఘనంగా సన్మానించారు.





### ప్రభుత్వ భూములు అక్రమాలకు

# గురికాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఏరోడ్రమ్ భూములను రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏరోడ్రమ్ కు ప్రభుత్వం కేటాయించిన స్థలం, సరిహద్దు వివరాలను సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ



పరిశీలనలో పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మతాలు...మారణహోమాలు

ఊరేగింపులు...ఉత్సవాలు
అర్చనవేళ......ఆర్తనాదాలు
గూండాలు......గృహదహనాలు
గుడిముందే....గుర్తుతెలియని హత్యలు

పోటీపడి.....లూటీలు
పోలీసుల....లారీచార్జీలు
కర్ఫ్యూలు...కక్షలు
కసితీరా......కత్తిపోట్లు

ఎటు చూసినా...
రాజకీయ కాలుష్యం
ఎక్కడ చూచినా...
రక్తపుటేరుల ప్రవాహం
ఏటేట జరిగే
ఈ దారుణ మారణ హోరీమం
చూడలేకనేజి
గుడిలోని దైవం గ్రుడ్డివాడైపోయె...
గుండెలేని బండరాయిగా మారిపోయె...

నిన్న మతం........ఒక మత్తు మందు
నేడు ఆ పేరు ఎత్తితేనే...రక్తం చిందు

**రచన:**
**"కవి రత్న"**
**"సహస్ర కవి"**
**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**
**చరవాణి...9110784502**



## ఘనంగా తంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



వాస్తవ నేస్తం,బోనకల్: రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శాంతి నిలయంలో మానసిక దివ్యంగుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్స్ పార్టీ నాయకులు ఉమ్మినేని క్రిష్ణ మాట్లాడుతూ తంబూరు దయాకర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజాసేవలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర ంమంలో మాజీ సర్పంచులు భూక్య సైదా నాయక్,చిలకా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చంద్ర వెంకటరావు,తోటకూర వెంకటేశ్వర్లు, కన్నేటి సురేష్,గొడుగు కృష్ణ,బోయినపల్లి మురళి,బిరెల్లి క్రిష్ణ,బిరెళ్ళి వాసు,భాగం నాగేశ్వరావు,బండి వెంకటేశ్వర్లు,బంధం తిరుపతిరావు, చింతపట్ల నరేష్,మచ్చా మురళి,బెజవాడ వెంకటేశ్వర రావు,చిలక శివ,ఊటుకూరు బాల క్రిష్ణ,జానీ పాషా,కరీం,అద్దంకి శేషగిరి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన



**వాస్తవ నేస్తం, ఆదిలాబాద్:** జిల్లా కేంద్రంలోని సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా శనివారం సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మావల పోలీస్ స్టేషన్ ఎస్సై విష్ణువర్ధన్, రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సురేష్ పాల్గొని కళాశాల విద్యార్థులకు రహదారి ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ రూల్స్, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ఆవశ్యకత, ట్రిపుల్ రైడింగ్ యొక్క దుష్పరిణామాలు, యాంటీ రాగింగ్, డయల్ 100, క్రమశిక్షణ తదితర అంశాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భరద్వాజ, విభాగాధిపతులు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తోందని, కేంద్ర ప్రభుత్వమని వెల్ఫేర్ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికులకు ఖర్చు చేయాలని ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక రైతు బజార్ దగ్గర భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని 60 సంవత్సరాల నిండిన ప్రతీ కార్మికుడికి 5000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని వెల్ఫేర్ బోర్డు పొందిన ప్రతి కుటుంబానికి మోటర్ సైకిల్ వాహనం వెంటనే ఇవ్వాలని అన్నారు. భవనిర్మాణ కార్మికులకు ప్రభుత్వమే అడ్డాలు ఏర్పాటు చేసి షెడ్లు నిర్మాణం, మరుగుదొడ్లు మూత్రశాలలు, మంచినీటి సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సుమారు 20 లక్షల మంది ఉన్నారు. వెల్ఫేర్ బోర్డులో 14 లక్షల మంది నమోదు చేసుకున్నప్పటికీ 8 లక్షల మంది మాత్రమే రెన్యూవల్ గా చేసుకున్నారు ప్రభుత్వం కార్మికులందరికీ బోర్డ్ పేర్లు నమోదు చేయాలి అసెంబ్లీలో ముఖ్యమంత్రి భవన నిర్మాణ కార్మికులకు లక్ష బైకులు ఇస్తామని హామీ ఇచ్చిన నేటికి అమలు చేయడం లేదు పెండింగ్లో ఆన్లైన్లో చేసుకోవడం తప్ప ప్రభుత్వం ఇప్పటివరకు భవనిర్మాణ కార్మికులకు ఏం చేయలేదని అన్నారు భవనిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు లేని పక్షంలో పెద్ద



ఎత్తున పోరాట నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో భవనిర్మాణ యూనియన్ నాయకులు, పెంటయ్య ముత్యాలు, సంగమేశ్వర్ రాజేష్, మొగులయ్య, యాదయ్య దుర్గయ్య, రత్నం, రాములు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక వార్తలు

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత: డిప్యూటీ మేయర్



**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** నియోజక వర్గంలోని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య పనులను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పరిశీలించారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కార్పొరేటర్



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** 124-డివిజన్ శంశిగుడా ఆశా నగర్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధాతి రమేష్ తండ్రి గారైన ధాతి రాజయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ రాజయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాశినాథ్ యాదవ్, రమేష్, నిరంజన్, పోశెట్టిగౌడ్, అంజయ్య యాదవ్, సంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**వాస్తవ నేస్తం,ముధోల్:** మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో విద్యార్థులకు వెంకటాపురం కుటుంబ సభ్యులు, మాజీ పట్వారి వెంకటాపురం ఈరన్న జ్ఞాపకార్థం తన తనయుడు వెంకటాపురం కిషన్ రావు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, సామాగ్రి, పెన్నులు అందజేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రతి సంవత్సరం లాగే గత సంవత్సరం బాసర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందజేసినట్లు ఈ సంవత్సరం ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కైసర్ పాష చేతుల మీదుగా తనకు తోచిన కాడికి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గునాజి, గంగాధర్, శ్రీనివాస్, ప్రశాంత్, అనిల్, వహీద్, పద్మ, రహమాన్, తదితరులు, పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత అందరి బాధ్యత




**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** ఈ నెల 7 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ వారు ఆదేశించిన నేపథ్యంలో మండలంలోని తొర్తి గ్రామ వీధులలోని మురుగు కాల్వల్లో సోడియం హైపో ఫ్లోరెటు, మలాథియాన్ క్రిమి సంహారక మందులను ప్రత్యేకాధికారి ఏవో అబ్దుల్ మాలిక్, పంచాయితీ కార్యదర్శి అనిల్ తో కలిసి పారిశుద్ధ్య కార్మికులతో పిచికారి చేయించారు. సాయంత్రం వేళ ఫాగింగ్ కూడా చేపడతామని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని నీటి ట్యాంకులను, డంపింగ్ యార్డులను పరిశీలించారు యువత, యువజన సంఘాలు ఇందులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారోబార్ సల్ది రాకేశ్, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# మాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

## - జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సినీనటి శ్రీలీల





**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** తెలంగాణలో ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ సీఎంఆర్ ఫ్యామిలీ మాల్ తమ మరో ప్రతిష్టాత్మకమైన షాపింగ్ మాల్ను శనివారం వివేకానంద నగర్ డివిజన్ ఏ ఎస్ రాజు నగర్లో సినీనటి శ్రీలీల, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరకెపూడి గాంధీ సీఎంఆర్ ఫ్యామిలీ మాల్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సినీనటి శ్రీలీల, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరకెపూడి గాంధీ జ్యోతి ప్రజ్వలను చేసి షోరూం ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. పట్టు ఫ్యాన్సీ శారీస్, ఉమెన్స్వేర్, కిడ్స్వేర్, జ్యుయలరీ, పలు వస్త్ర ఆభరణాల విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీనటి శ్రీలీల మాట్లాడుతూ సీఎంఆర్ ఫ్యామిలీ మాల్ను ఆదరించండని పిలుపునిచ్చారు. 15వ షోరూం అని దీని ప్రారంభోత్సవానికి తాను రావడం సంతోషంగా ఉందన్నారు. అన్ని షోరూంల కంటే నమ్మకమైన నాణ్యమైన సరమైన ధరలకు లభించే వస్త్ర, ఆభరణాలు సీఎంఆర్ ఫ్యామిలీ మాల్ లోనే లభిస్తాయని సినీనటి శ్రీలీల అన్నారు. మీ ఇంట జరిగే వేడుక ఏదైనా ఆ వేడుకకు గౌరవాన్ని తెచ్చే విధంగా వస్త్రాలు సీఎంఆర్ ఫ్యామిలీ మాల్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు ఆకర్షణీయమైన వస్త్రాలున్నాయన్నారు. మిగతా షోరూంల కన్నా తక్కువ ధరకు తమ వద్ద లభిస్తాయన్నారు. సకుటుంబ సమేతంగా షాపింగ్ చేయవచ్చన్నారు. మీ ఆదరాభిమానాలకు నాకు ఎల్లకాలం ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని అందుకు మీ ప్రేమాశీస్సులు ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీలీల నూతన పట్టు వస్త్రాలను ప్రదర్శించారు. బంగారు, వెండి ఆభరణాలను ధరించి చూపరులను కనువిందు చేశారు. కూకట్పల్లికి సినీనటి శ్రీలీల రావడంతో అభిమానులు భారీగా తరలి వచ్చారు. షోరూం పరిసరాలు జన సందోహంతో నిండిపోయాయి. కేరళ కళాకారుల నృత్యాలు, మారి మొగ్గాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకను ఇంతటి ఘన విజయం చేకూర్చినందుకు కస్టమర్లకు, మీడియా మిత్రులకు, పోలీస్ శాఖ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏఐఎస్బి ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ



**వాస్తవ నేస్తం,ముధోల్:** మండలకేంద్రమైన ముధోల్ లోని రబింద్ర హై స్కూల్ ఏఐఎస్బి ఆధ్వర్యంలో పదో తరగతి మోడల్ టెస్ట్ పేపర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్బి రాష్ట్ర అధ్యక్షులు జవారే రాహుల్ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు 10వ తరగతి విద్యార్థులను సిద్ధం చేసేందుకు ఏఐఎస్బి పదో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్షను నిర్వహిస్తుందని అన్నారు విద్య రంగ సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాటంలతో ముందుకెళ్తున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్బి విద్యార్థులు చదువులో కూడా ముందుండాలని కోరుకుంటూ జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా నాయకులు లక్ష్మణ అన్నారు. విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకతను వెలికితీయాలనే లక్ష్యంతో ఏఐఎస్బి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడల్ పరీక్షకు జిల్లాలో ఉన్న విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రబింద్ర హై స్కూల్ ప్రిన్సిపాల్ సాయినాథ్, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి హరీష్ రావు వాఖ్యలను ఖండిస్తున్నాం

## - తెలంగాణ ఇంటర్మీడియట్ నాన్ రేగులరైజ్ కాంట్రాక్టు లెక్చరర్లు



**వాస్తవ నేస్తం,ముధోల్:** గత ప్రభుత్వం చేసినటువంటి మోసం వల్లే మేము కాంట్రాక్టు ఉద్యోగులుగా మిగిలిపోయామని తెలంగాణ ఇంటర్మీడియట్ నాన్ రేగులరైజ్ కాంట్రాక్టు ఓకేషనల్ జూనియర్ లెక్చరర్లు సంఘం అధ్యక్షుడు అనిల్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు వేతనాలు ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి పాలనలో మాకు సక్రమంగానే వేతనాలు అందుతున్నాయని అన్నారు. కావాలనే హరీష్ రావు కాంట్రాక్టు ఉద్యోగులపై ప్రభుత్వానికి వ్యతిరేక భావం ఏర్పడేలా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నాం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం తమ కార్యకర్తలుగా పని చేసిన వారికి మాత్రమే రెగ్యులరైజ్ చేసి, మిగతా వారిని అసంబద్ధమైన విధానాలను చూపి మమ్మల్ని ఈరోజు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మిగిల్చిన ఘనత ఈ హరీష్ రావుది అనే విమర్శించారు. ఆయనకు కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు, బాగోగుల గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఓకేషనల్ విభాగంలో క్రమబద్దీకరణకు నోచుకోని 411 మంది అధ్యాపకులకు క్రమబద్దీకరణకు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నీ వేడుకున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ బడ్జెట్ పట్ల హర్షం

**వాస్తవ నేస్తం,వైరా:** శాసనసభలో తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన సోనియా గాంధీ ఆశీస్సులతో ఇందిరమ్మ రాజ్యం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను ఆకట్టుకుందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి అన్నారు ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్ని వర్గాలకు సముచిత స్థానం లభించిందని తెలిపారు వ్యవసాయం పంచాయతీరాజ్ ఎస్సీ సంక్షేమం బీసీ సంక్షేమ%శీ%విద్యారంగానికి విద్యా గృహ జ్యోతికి కేటాయించిన నిధులు బాగున్నాయని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వర్గాలకు నిరుపేదలకు సముచిత స్థానం దక్కిందని నర్సిరెడ్డి తెలిపారు. భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ హర్షం ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యలో తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధికి బాట లు వేస్తుందని మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్య వైద్యరంగం నీటిపారుదల శాఖలకు నిధులు కేటాయించి ఆ శాఖలకు సముచిత స్థానం కల్పించిందని అన్నారు.



# మహేష్ కొత్త లుక్...



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ఇటీవల గుంటూరు కారం మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే..త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబీ28గా తెరకెక్కిన గుంటూరు కారం మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 12 న రిలీజ్ అయి మంచి విజయం సాధించింది. అయితే మహేష్ అభిమానులకు ఇప్పుడు ఎస్ఎస్ఎంబీ29 ఫీవర్ అందుకుంది.ప్రస్తుతం మహేష్ బాబు ఫోకస్ అంతా ఇకపై ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో రాబోతున్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 పైనే వుంది. ఇక ఈ సినిమా కోసం ఈ మధ్యనే మహేష్ విదేశాలకు కూడా వెళ్లి వచ్చాడు. స్క్రిప్ట్ వర్క్ పూర్తి అయ్యిందని ఇప్పటికే విజయేంద్రప్రసాద్ చెప్పుకొచ్చాడు. త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లనుంది. ఇక ఈ సినిమా కోసం మహేష్ లుక్ మార్చడం మొదలుపెట్టాడు. గుంటూరు కారం లో లైట్ గా గడ్డం, జుట్టుతో కనిపించిన మహేష్.. రాజమౌళి సినిమా కోసం లాంగ్ హెయిర్ ను పెంచుతున్నాడు. తాజాగా మహేష్ కొత్త లుక్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. దిల్ రాజు తమ్ముడు శిరీష్ రెడ్డి కొడుకు ఆశిష్ రెడ్డి పెళ్లి ఫిబ్రవరి 14న అద్వైత రెడ్డి అనే అమ్మాయితో జైపూర్ ఘనంగా జరగనుంది. ఈ నేపథ్యంలోనే దిల్ రాజు ఫ్యామిలీ పలువురు సెలబ్రిటీలను కలిసి వారికి శుభలేఖలు అందజేస్తున్నారు. ఇప్పటికే తెలుగు సినీ పరిశ్రమ నుంచి మెగాస్టార్ చిరంజీవి, జూ.ఎన్టీఆర్, ప్రభాస్, అఖిల్, మోహన్ బాబు, రామ్ చరణ్ కి కూడా ఆహ్వాన పత్రికలు అందజేశారు. తాజాగా మహేష్, నమ్రతలను కలిసి శుభలేఖ అందజేశారు. అందుకు సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక ఆ ఫోటోలలో మహేష్ లుక్ మాత్రం నెక్స్ట్ లెవెల్ అని చెప్పొచ్చు.

# ఏదో.. ఏదో మాయ




గోపీచంద్ నటిస్తున్న తాజా యాక్షన్ ఎంటర్టైనర్ 'భీమా'. ఎ.హర్ష దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలోని ఫస్ట్ సింగిల్ 'ఏదో ఏదో మాయ..'ని మేకర్స్ విడుదల చేశారు. టీజర్ ప్రధానంగా సినిమా బ్యాక్డ్రాప్ను, గోపీచంద్ పాత్రను టఫ్ కాప్గా పరిచయం చేయడంపై దృష్టి పెడితే, ఫస్ట్ సింగిల్ ద్వారా భీమా ప్రేమ కథను ప్రజెంట్ చేశారు. రవి బస్రూర్ స్వరపరిచిన ఈ అద్భుతమైన రొమాంటిక్ నంబర్కి చేసిన కంపొజింగ్ చాలా ప్లజెంట్గా ఉంది. విన్న వెంటనే ఈ పాటతో ప్రేమలో పడతారనే దీమాని మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణ్ చక్రవర్తి రాసిన సాహిత్యం హీరో తాను గాఢంగా ప్రేమిస్తున్న అమ్మాయి పట్ల చూపే ఆరాధనను వర్ణిస్తుంది. అతను ఆమెతో సమయం గడపడానికి తన ఇగోలను పక్కన పెట్టే పోలీసు. టీచర్గా పరిచయమైన మాళవిక శర్మ కూడా పిల్లలతో కలిసి మెలిసి వారికి సహాయం చేస్తూ కనిపించింది. గోపీచంద్, మాళవిక జంట తెరపై బ్యూటీఫుల్ కెమిస్ట్రీని పంచుకున్నారు. అనురాగ్ కులకర్ణి వాయిస్ కట్టిపడేసింది. ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ మరో కథానాయిక. మహా శివరాత్రి కానుకగా మార్చి 8న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి డీవోపీ: స్వామి జె గౌడ, సంగీత దర్శకుడు: రవి బస్రూర్, ప్రొడక్షన్ డిజైనర్: రమణ వంక, ఎడిటర్: తమ్మిరాజు, డైలాగ్స్: అజ్జు మహంకాళి, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, వెంక, డాక్టర్ రవివర్మ.

# తమిళంలో బిజీగా మారుతున్న మృణాల్ ఠాకూర్



'సీతారామం' చిత్రం కథానాయిక మృణాల్ ఠాకూర్ కెరీర్కు గొప్ప మలుపునిచ్చింది. గత ఏడాది విడుదలైన 'నాన్న' చిత్రంలో కూడా అభినయ ప్రధాన పాత్రలో ఆకట్టుకుందీ భామ.ప్రస్తుతం ఆమె విజయ్ దేవరకొండ సరసన 'ఫ్యామిలీ స్టార్' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. తెలుగులో ఈ అమ్మడు నటించిన చిత్రాలు మంచి విజయాలు సాధించడంతో అభిమానులు అదృష్టనాయిక అంటూ అభివర్ణిస్తున్నారు. ఈ నేపథ్యంలో మృణాల్ ఠాకూర్కు తమిళం నుంచి కూడా భారీ అవకాశాలొస్తున్నాయి. ఇప్పటికే శివకార్తికేయన్, శింబు చిత్రాల్లో నాయికగా అవకాశాల్ని దక్కించుకున్న ఈ భామ అగ్ర హీరో అజిత్ సరసన కథానాయికగా నటించబోతున్నట్లు తెలిసింది. అదిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో అజిత్ ఓ సినిమా చేయబోతున్నారు. భారీ యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కనున్న ఈ సినిమాలో పలువురు అగ్ర నాయికల పేర్లు తెరపైకొచ్చాయి. తాజాగా ఆ ఛాన్స్ మృణాల్ ఠాకూర్ దక్కించుకుందని సమాచారం. తమిళంలో ఇప్పటివరకు ఒక్క సినిమా విడుదల కాకముందే భారీ అవకాశాలను దక్కించుకుంటూ సంచలనం సృష్టిస్తున్నది మృణాల్ ఠాకూర్. ఆమె తాజా తెలుగు చిత్రం 'ఫ్యామిలీ స్టార్' ఏప్రిల్ 5న రిలీజ్ కానుంది.





# ఆ ఇద్దరిలో పుష్ప రాజ్ ఓటు ఎవరికి..?

అల్లు అర్జున్ సుకుమార్ కాంబినేషన్ లో హ్యాట్రిక్ మూవీగా వచ్చిన పుష్ప 1 సెన్సేషనల్ హిట్ కాగా ఆ సినిమా సీక్వెల్ కోసం ఫ్యాన్స్ అంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు.పుష్ప 2 సినిమా ఆగష్టు 15న రిలీజ్ లాక్ చేయగా అనుకున్న టైం కు రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమా లో స్పెషల్ ఐటం సాంగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారని తెలుస్తుంది.పుష్ప 1 లో సమంత చేసిన ఉ అంటావా సాంగ్ ఓ రేంజ్ లో హిట్ అయ్యింది. దేవి ఇచ్చిన ట్యూన్ కి సమంత చేసిన గ్లామర్ షోకి బాగా సెట్ అయ్యింది. సమంత చేయకపోతే ఆ సాంగ్ అంత హిట్ అయ్యేది కాదేమో. ఇక పుష్ప 2 లో కూడా దానికి మించే సాంగ్ ప్లాన్ చేస్తున్నారట. అయితే ఈ సాంగ్ కోసం ఈసారి బాలీవుడ్ భామలను దించే ప్లానింగ్ లో ఉన్నాడు సుకుమార్. ఊర్వశి రౌతెలా పేరు చరల్లో ఉండగా లేటెస్ట్ గా మరో ఇద్దరి పేర్లు లిస్ట్ లో ఉన్నట్టు తెలుస్తుంది. పుష్ప 2లో స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ అందాల భామలు దిశా పటాని, కృతి సనన్ ఇద్దరిలో ఒకరిని తీసుకోవాలని అనుకుంటున్నారట. దిశా పటాని అయితే బాగానే ఉంటుందని అనుకుంటుండగా ఆల్రెడీ ఆమె ఇలాంటి స్పెషల్ సాంగ్స్ చేసింది. అందుకే కృతి అయితే ఎలా ఉంటుందని చూస్తున్నారట. మొత్తానికి పుష్ప 2 ఐటం సాంగ్ లో ఈ ఇద్దరిలో ఒకరు ఫిక్స్ అని తెలుస్తుంది.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com